కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
గురువారం 08 ఫిబ్రవరి 2024 | 13పేజీలు



జిల్లాలో ఫిబ్రవరి 7 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు

## ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో ఫిబ్రవరి 7 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహి ంచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా బుధవారం

(మిగతా 6లో)

# భూకబ్జాదారుల గుండెల్లో హడల్

## కరీంనగర్‌లో కొనసాగుతున్న అరెస్టుల పర్వం






**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

- నకిలీ డాక్యుమెంట్ల తయారు, బెదిరింపులు
- పలువురు కార్పొరేటర్లు,ఇతరుల అరెస్ట్
- పెరుగుతున్న ఫిర్యాదులు..
- ప్రముఖుల అరెస్టుకు రంగం సిద్ధం...???
- తనదైన శైలిలో విచారిస్తున్న పోలీస్ కమిషనర్

2 లో..

### ఎన్నికల కోడ్ పేరుతో ప్రజలను

# మోసం చేయకండి

- అసెంబ్లీ..... మీరు తిట్టుకోవడానికి కాదు
- గ్యారంటీల అమలు పై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉందా
- తెలంగాణలో బిఆర్ఎస్‌కు మూడోస్థానమే

- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్



**సూర్య, హుజూరాబాద్**

అమలు గాని హామీలు ఇచ్చి ఎన్నికల్లో విజయం పొందిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయాలని, ఎన్నికల కోడ్ పేరుతో ప్రజలను మోసం చేయకూడదని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం హుజూరాబాద్ మండలం రంగాపూర్ గ్రామంలో విలేకరుల సమావేశంలో (మిగతా 2లో)

# మేమే మీ బంధువులం

- అధైర్యపడవద్దు.. సంతోషంగా ఉండండి
- నిరాధారణకు గురైన వయోవృద్ధులకు భరోసా
- రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీమతి వాకాటి కరుణ

**సూర్య తంగళ్లపల్లి**

మేమే మీ బంధువులం....అధైర్య పడవద్దు.. సంతోషంగా ఉండండాని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్య దర్శి వాకాటి కరుణ నిరాధారకు గురైన వయోవృద్ధులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. మండేపల్లి ప్రభుత్వ వయోవృద్ధుల కేంద్రాన్ని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కలెక్టర్ అను రాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి కలిసి

(మిగతా 2లో)



# భూకబ్జాదారుల గుండెల్లో హడల్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

**కరీంనగర్ పట్టణంలో భూకబ్జాదారుల అరెస్టు పర్వం కొనసాగుతుంది. కరీంనగర్ పట్టణం,చుట్టూ పక్కల గ్రామాలలోని భూములకు తప్పులు డాక్యుమెంట్స్ సృష్టించి పట్టాదారులను బెదిరింపులకు పాల్పడిన సంఘటనలలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో అరెస్టులు జరుగు తున్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఆధ్వర్యంలో కరీంనగర్ కమీషనరేట్ లో ఏర్పాటైన ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ సహాయంతో పోలీసులు విచారణ చేపట్టు తున్నారు.**



**బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించి తగు విచారణ చేసి భూకబా దారులపై కేసులు నమోదు చేస్తున్నారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి తనదైన శైలిలో బాధితుల పక్షాన నిలిచి విచారణ జరిపి చర్యలు తీసు కోవడం జరుగుతుంది. ఇదిలా ఉంటే భూకబ్జాదారులు మొదట బాధితు లను బెదిరించడం, వినకుంటే తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి హంగామా చేసి భూములను స్వాధీనం చేసుకోవడం చేస్తున్నారు. ఇప్పటికే పలు ఫిర్యా దులు వస్తున్న క్రమంలో పోలీసులు విచారణ జరిపి కరీంనగర్ నగర పాలక కార్పొరేటర్లు,ఇతరులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిం చారు. బాధితుల నుండి ఫిర్యాదులు ఎక్కువవుడంతో భుకాబ్జా దారుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. ఎప్పుడు తమ వంతు వస్తుందని ఒక్కొక్కరు భయంతో వణుకుతున్నారు.అధికార బలం, అంగబలం చూసుకొని గతంలో చాలా మంది భూకబ్జాలు చేశారని వారిని అరెస్ట్ చెయ్యాలని పలువులు అభిప్రాయపడుతున్నారు.**




ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ సహాయంతో విచారణ చేపట్టిన పోలీసులు బాధితుడు కొత్త రాజిరెడ్డి భూమిని అక్రమంగా భూకబ్జాకు పాల్పడిన చీటీ రామారావు,12 వ డివిజన్ కార్పొరేటర్ తోటరాములు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో %ూ%3 గా ఉన్న నిమ్మశెట్టి స్వామి ఏ శ్యామ్ పరారీలో వుండగా గత కొద్ది రోజుల క్రితం అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపించారు.కొత్త రాజి రెడ్డి గత నెల 20 వ తేదీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో పై ఇద్దరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా రాజి రెడ్డి ఇంటి స్థలాన్ని ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో హద్దులు మార్చి తప్పుడు దృవపత్రాలు సృష్టించారని విచారణలో తేలింది.

మరో కేసులో నిర్మాణంలో ఉన్న ఇంటి పిల్లర్లను కూల్చి అక్రమంగా భూకబ్జాకు పాల్పడ్డ నిందితుడు ఆర్టిఏ మెంబర్ తోట శ్రీపతిరావు అరెస్టుచేసి రిమాండ్ కు తరలించారు.కరీంనగర్లోని వివేకానందపురి కాలనీకి చెందిన అనుమండ్ల రవీందర్ నిర్మాణంలో ఉన్న ఇంటిని రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా తన ఇంటి నిర్మాణ స్థలంలోకి చొరబడి అప్పటికే నిర్మించి ఉన్న 8 పిల్లర్లతో సహా అప్పటికే నిర్మించిన నీటి సంపు, నిర్మాణానికి ఉపయోగించే పరికరాలను నాశనం చేసి దాదాపు 4 లక్షల నష్టం కలుగచేసారని చేసిన ఫిర్యాదు మేరకు ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ విచారణ జరిపి కరీంనగర్లోని చైతన్యపురి కాలనీకి చెందిన తోట శ్రీపతి రావును పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

మరో ఫిర్యాదు ప్రకారం అక్రమంగా భూకబ్జాకు పాల్పడిన 21వ డివిజన్ (సీతారాంపూర్ ) కార్పొరేటర్ జంగిలి సాగర్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.కరీంనగర్ లోని సూర్యనగర్ సీతారాంపూర్ కి చెందిన తాటిపల్లి లింగారెడ్డిని కరీంనగర్ 21వ డివిజన్ కు చెందిన కార్పొరేటర్ జంగిలి సాగర్ లింగారెడ్డిని పలుమార్లు ఇంటికి పిలిచి నీవు కొన్న భూమి అతి తక్కువ ధరలో కొన్నావు, ఇప్పుడు అట్టి భూమి ధర చాలా పెరిగిందని దానికి గాను 40,00,000 నలభై లక్షల రూపాయలు ఇవ్వాలని లేదా నాలుగు గుంటల భూమిని తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలని లేని యెడల ఆ స్థలంలో ఎటువంటి నిర్మాణాలను జరగకుండా చూస్తానని గత రెండు సంవత్సరాలుగా బెదిరిస్తున్నాడని, అట్టి స్థలంలో అపార్టుమెంటు నిర్మా ణానికి బిల్డర్ కి అప్పగించినప్పటికీ వారిని సైతం బెదిరింపులకు గురిచేస్తూ నిర్మాణం జరగకుండా చూశాడని, కార్పొరేటర్ అడిగినంత డబ్బు లేదా నాలుగు గుంటల భూమి ఇవ్వనందున అక్రమంగా తన సొంత భూమిలో రోడ్ నిర్మాణం చేపట్టడం, డ్రైనేజీ వాటర్ని , పై భూమి లోకి మళ్లించడం వంటి పనులు చేస్తూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితుడి ఫిర్యా దు మేరకు పోలీసులు చర్యలు తీసుకోవడం జరిగింది. ఇతనిపై పలు ఇతర కేసులు వుండడంతో పోలీసులు జంగిలి సాగర్ పై రౌడీ షీట్ ఓపెన్ చేశారు.

మరో బాధితుని ఫిర్యాదు మేరకు నకిలీ డాక్యుమెంట్లు తయారుచేసి, అక్రమంగా భూకబ్జాకు పాల్పడిన నిందితుడు మాజీ ఎంపీటీసీ, (తీగలగుట్టపల్లి) కొమ్ము భూమయ్యను అరెస్టుచేసి, రిమాండ్ కు తరలిచారు. నకిలీ ధ్రువపత్రాలను తయారుచేయడమేగాక, నకిలీ స్టాంపులు, సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ సంతకాలు ఫోర్జరీ చేసిన కొమ్ము భూమయ్యపై పోలీసులు చర్యలు తీసుకోవడం జరిగింది. పై కేసులో విచారణ జరిపిన కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్, తీగలగుట్టపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ కొమ్ము భూమయ్య, గుంజ లక్ష్మణ్ వ్యక్తులిద్దరూ దీటి మధుకు చెందిన ఇంటిని కాజేయాలని దురుద్దేశంతో నేరపూరిత కుట్రను పన్ని సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ యొక్క సంతకాలను ఫోర్జరీ చేసి అదే ఇంటి స్థలంపై నకిలీ ధ్రువపత్రాలు సృష్టించారని తేలింది. పై చర్యలకు పాల్పడి, దీటి మధు అనే ఫిర్యాదుదారుని ఇంటిని కాజేయాలని నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి అక్రమంగా ఇంట్లో చొరబడి, దౌర్జన్యానికి పాల్పడి ఇంటి నెంబర్ తొలగించినందుకు, ఇంటి యజమానిని చంపుతానని బెదిరించినందుకుగాను కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ముద్దాయిలను రిమాండ్ కు తరలించారు.

## మేమే మీ బంధువులం

సందర్శించారు. ఈ కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న 33 మంది వయోవృద్ధులతో ఆమె ఆత్మీయంగా పలకరించారు. యోగక్షేమాలు తెలుసు కున్నారు. పండ్లను పంపిణీ చేశారు. ఆరోగ్యం ఎట్లా ఉంది? సమయానికి మందులు వేసుకుం టున్నారా? వైద్యులు పరీక్షిస్తున్నారా? భోజనం బాగుం టుందా? కేంద్రంలో మౌలిక సదుపాయాలు బాగున్నాయా? సిబ్బంది బాగా చూసుకుంటున్నారా? ఆక్టివ్ గా ఉండేందుకు వాకింగ్, సులభతరమైన ఇండోర్ స్పోర్ట్స్ అడుతున్నరా ? సంతోషంగా ఉన్నారా? అంటూ ప్రశ్నించారు.కార్యదర్శి ఆత్మీయ పలకరింపుతో వృద్ధులు ఆనందభాష్పాలు రాల్చారు. కేంద్రంలో అన్ని సౌకర్యాలు బాగున్నాయని.. సిబ్బంది సొంత కుటుంబ సభ్యుల మాదిరి చూసుకుంటూ కంటికి రెప్పలా చూసుకుంటున్నారని కార్యదర్శికి తెలిపారు. ఈ వయసులో కన్నవారికి దూరంగా ఇక్కడ ఉండడం పట్ల తమ బాధను కొద్ది మంది వృద్ధులు వ్యక్తం చేశారు.వారిని ఓదార్చిన కార్యదర్శి... చింత మానండి...మేమే మీ బంధువులం!..... నిరాదరణకు గురైన వృద్ధులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. మీకు ఏలోటు లేకుండా చూసుకుంటామని చెప్పారు.అనంతరం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ తంగళ్ళపల్లి కేజీబీవీ సందర్శించారు.కేజీబీవీ లో గ్రామీణ ప్రాంత కిశోర బాలికల కోసం జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ సౌజన్యంతో ప్రయోగాత్మకంగా అమలు అవుతున్న షేరో ( SHERO - Stembased holistic education with Right orientation) ప్రాజెక్ట్ అమలు ను కలెక్టర్ అనురాగ్ జయంతి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి తో కలిసి పరిశీలించారు.దీనిలో భాగంగా పిల్లలు సైన్స్ పాఠాలు, టెక్నాలజీ, ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్ మొదలైన సబ్జెక్టులలో నైపుణ్యం పెంపొందించడానికి ప ప్రత్యేక పరికరాల ద్వారా అందిస్తున్న శిక్షణ తీరును, వివిధ రకాల కృత్యాలను పరిశీలించారు. విద్యార్థులను ఆ కృత్యాల ఏ విధంగా తయారు చేశారు,వాటి ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు.కంగ్రాట్యులేషన్..... చాలా బాగా చెప్పారు అంటూ విద్యార్థులను కార్యదర్శి అభినందించి వెన్ను తట్టారు. మారుమూల గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన విద్యార్థినిలు ఆధునిక ప్రపంచంతో పోటీపడేలాగా జీవన నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ కార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రభావ వంతం గా అమలు చేస్తూ జీవన నైపుణ్యాలతో పాటు ప్రాక్టికల్ గా పాఠాలు నేర్పించడం ఆక్టివిటీ బేస్డ్ ద్వారా విద్యను అందించడం, ప్రయోగ నైపుణ్యాలు నేర్పించడం, స్వయంగా చేసి చూపించే నైపుణ్యాలను పెంపొందించడం, ఒత్తిడి నీ ఎలా ఎదుర్కోవడం, నాయకత్వం, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించడం వంటి కార్యక్రమాల వల్ల విద్యార్థినిలభవిష్యత్ కు బంగారు బాటలు వేసేందుకు దోహదం చేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఎంపీపీ పడిగల మానస రాజు, కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్యామల తదితరులున్నారు.

## గ్రామాన్ని సందర్శించిన ప్రత్యేక పాలన అధికారి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కొత్తపల్లి మండలం ఎలగందల్ గ్రామ పంచాయితీ ప్రత్యేక పాలన అధికారి, కొత్తపల్లి మండల తహశీల్దార్ రాజేష్ గ్రామాన్ని సందర్శించినారు. అందులో భాగంగా పల్లె ప్రకృతి వనాన్ని,మోడల్ స్కూల్ ను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ,పంచాయితీ సెక్రటరీ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ పేరుతో ప్రజలను మోసం చేయకండి

**(మొదటి పేజీ తరువాయి)**

మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలనపై విసుకు చెందిన ప్రజలు మీ వాగ్దానాలతో హామీలకు ఆకర్షితులై గెలిపించారే కానీ వారికి హామీల అమలుపై చిత్తశుద్ధి లేనట్లుగా తోస్తుందని అన్నారు. అధికారంలోకి రాకముందే రాష్ట్రం అప్పుల పాలు అయిందని, గత ప్రభుత్వం దివాలా తీసింది అని చెప్పిన మీరు... మీరిచ్చిన గ్యారెంటీలను ఎలా అమలు పరుస్తారో ప్రజలకు వివరించకపోతే ప్రజల నుండి వ్యతిరేకత తప్పదని అన్నారు. “ఒకాయనేమో అసెంబ్లీలో మీ సంగతి తేలుస్తానంటడు.... ఇంకొకాయనేమో నువ్వు నన్ను టచ్ కూడా చేయలేవంటడు... అసెంబ్లీ పెట్టుకునేది వీళ్లు ఒకరికొరు తిట్టుకోవడానికేనా....? అని ఆయన అన్నారు. మరి ప్రజల బతుకుల సంగతి తేల్చేదెవరు....? మీరు తిట్టుకోవాలంటే పరేడ్ గ్రౌండ్ మైదానాన్ని నేనే బుక్ చేస్తా.... తిట్టుకుంటారో.... కొట్టుకుంటారో అక్కడే తేల్చుకోండి అని ఆయన అన్నారు. అసెంబ్లీని మాత్రం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడానికి వేదికగా మార్చండని కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలకు సూచించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని, ప్రజలకిచ్చిన హామీలపై కాంగ్రెస్ గత ప్రభుత్వ తప్పిదాలపై బిఆర్ఎస్ నేతలు ప్రజల దృష్టి మళ్లించేందుకే అసెంబ్లీ వేదికగా ఒకరికొకరు తిట్టుకునే కార్యక్రమానికి తెరదీశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా హామీల అమలుపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీ వేదికగా వాటిని ఎలా అమలు పరుస్తారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కానీ అసెంబ్లీలో కేవలం రెండు పార్టీల బలాబలాలు తెలుసుకోవడానికి ప్రజల దృష్టి మరల్చడానికి మాత్రమే ఉపయోగపడతాయని, ప్రజలకు ఏమీ ఉపయోగం ఉండవని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఒక స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకొని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు. ఎన్నికల్లో వాగ్దానం చేసినప్పుడు చెప్పని సాకులు కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రేషన్ కార్డు ఉంటేనే ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. కేవలం పక్కదారి పట్టించడం కోసమేనని అన్నారు. ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు లేక ప్రజలు ఇబ్బంది పడ్డారని, కొత్త ప్రభుత్వం రేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రేషన్ కార్డు ప్రాతిపదికగా రూ. 500ల కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు కరెంట్ ఛార్జీల మాఫీ హామీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం అన్యాయని అన్నారు. ఈ నెలలో ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశాలున్నాయనే విషయం సాధారణ ప్రజలకు సైతం అర్ధమైందని, అయినప్పటికీ 6 గ్యారంటీలను ఇంకా అమలు చేయకుండా జాప్యం చేస్తూ ఎన్నికల నోటిఫికేషన్ పేరుతో తప్పించుకుంటే కుదరదని అన్నారు. 6 గ్యారంటీలతో పాటు ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ఎకరానికి రూ.15 వేల రైతు బంధు ఇవ్వాల్సిందేనని, అట్లాగే మహిళలకు రూ. 2500 లు, ఆసరా పెన్షన్ కింద రూ. 4 వేలు, ఇండ్ల స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సాయం అందించాల్సిందేనని అన్నారు. ముఖ్యంగా ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఎన్నికల షెడ్యూల్ వెలువడేలోపే రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. 30 లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని, వెంటనే 2 లక్షల ఖాళీల భర్తీకి ఉద్యోగ నోటిఫికేషన్ వేయాలని, ఉద్యోగులను రాచిరంపాన పెట్టేలా ఉన్న 317 జీవోను సవరించాల్సిందేనని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ది మూడో స్థానమేనని చెప్పిన బండి సంజయ్ కుమార్ ఈ విషయం బిఆర్ఎస్ నేతలకు అర్ధమై ఎన్నికల నుండి ఏ విధంగా తప్పించుకోవాలనే అంశంపై మల్లగుల్లాలు పడుతున్నారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని, మూడోసారి ప్రధానిగా మోడీ అవుతారని అన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ నాన్ లోకల్ అని అన్నారు. వినోద్ కు చిత్తశుద్ధి ఉంటే ఇన్నాళ్లు కరీంనగర్ అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, నేరెళ్ల మహేందర్ గౌడ్, ముత్యం రావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉత్సహాం , శారీరక శక్తిని పెంపొదిస్తాయి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

క్రీడలు మనిషిలో మానసికొల్లాసం తోపాటు శారీరక శక్తిని పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బుధవారం డా. బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ అద్వర్యంలో నిర్వహిఒచిన వసతి గృహాముల విద్యార్థినీ, విద్యార్థుల క్రీడల పోటీలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన గావించి అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, క్రీడలు మనిషిలో మానసిక ఉత్సహాన్ని, శారీరక



శక్తిని పెంపొందిస్తాయని, టీం స్పిరిట్ తో సాగే క్రీడలతో నిత్యజీవితంలో ఎదురయ్యే ఓడిదుడుగులను తేలికగా అధిగమించగలుగుతామని, క్రీడలు ఆడేవారితో పాటు ప్రేక్షకులుగా పాల్గోన్న వారిలో కూడా తెలియని ఉత్సహాన్ని రేక్కెతిస్తాయని అన్నారు. ప్రతిఒక్కరు ఎదోఒక ఆటల్లో కచ్చితంగా పాల్గోనాలని అమే తెలిపారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, క్రీడల కోసం ప్రస్తుతం ఎన్నో అద్భుతమైన అవకాశాలు కల్పించబడ్డాయని, క్రీడల్లో పాల్గోనె వారు గెలుపు, ఓటములను ఒకే విధంగా స్వీకరించగలగాలని పిలుపునిచ్చారు. చివరగా కలెక్టర్, ఎసిఎల్బిలు క్రీడలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, డిడి సోషల్ వెల్ఫేర్ నతానియోల్, జిల్లా క్రీడాల అభివృద్ధి అధికారి రాజవీరు , ఎస్సి కార్పోరేషన్ అధికారి నాగార్జున, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# బాధిత మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయండి

**- కరీంనగర్ షీ టీం ఇంచార్జ్, సిఐ శ్రీలత**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బాధిత మహిళలు మౌనం వీడి ధైర్యంగా ఫిర్యాదులు చేయడానికి ముందుకు రావాలని కరీంనగర్ షీ టీం ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీలత సూచించారు. బుధవారంనాడు కరీంనగర్ లోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన షీ టీమ్ అవగాహనా కార్యక్రమంలో కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ షీబృందాల ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో, కళాశాలలు, రద్దీ ఉండే ప్రదేశాల్లో, బస్టాండ్లో షీ టీమ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అని తెలిపారు. రద్దీ ఉండే ప్రదేశాల్లో షీ టీం సిబ్బంది మఫ్టీలో ఉంటారని, మహిళలను వేధింపులకు గురిచేసే ఆకతాయిలను గుర్తించి పట్టుకుంటామని, చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని సూచించారు. వేధింపులకు గురైన వారు వెంటనే డయల్ 100 లేదా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712670759 లో ఫిర్యాదు చేయాలన్నారు. బాధిత మహిళలు లేదా సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ విజయమని, కళాశాల సిబ్బంది, షీ టీం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆకారపు భాస్కర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సీనియర్ నాయకులు ఆకార భాస్కర్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. తన అనుచరులతో కలిసి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ అధ్వర్యంలో హైదరాబాదులోని గాంధీభవన్ లో ఏఐసీసీ సెక్రెటరీ , ఇంచార్జ్ రోహిత్ చౌదరి ,రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు కవంపల్లి సత్యనారాయణ, శాసనమండలి సభ్యులు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆకారపు భాస్కర్ రెడ్డి గారితో పాటు ఖదీర్ శాఖాన్ ,రాచకట్ల దినకర్,ఉప్పరి రవి, భాస్కర్ నాయక్, వెన్నం శ్రీనివాస్ ,కటకం కృష్ణ, ఎంఎ కరీం, ఆసిఫ్ ఖాన్ , దేవేందర్ రెడ్డి, మల్లయ్య, కోటోజి శ్రీనివాస్, సలీం, ఎండి అల్తాఫ్, గౌస్, షేక్ అహమద్ భాష, ఎండి సలీం, షేక్ అహ్మద్, షేక్ రఫీ, ఎంఎ ఖరీఫ్ , ఎండి అబ్దుల్ రజాక్ ,లకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు సుమారు వందమంది తరలి వెళ్ళినారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ నాయకులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మేనేని రోహిత్ రావు, మూల వెంకట రవీందర్ రెడ్డి, ఎండి తాజ్, సిరాజు హుస్సేన్, సంగీతం శ్రీనివాస్, నాగుల సత్యనారాయణ గౌడ్, లింగంపల్లి బాబు, ఎస్సార్ శేఖర్ పాల్గొన్నారు.

# పోలీస్ కస్టడీకి భూ ఆక్రమణకు పాల్పడిన తీగలగుట్టపల్లి మాజీ ఎంపిటిసి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి, అక్రమంగా భూకబ్జాకి పాల్పడిన మాజీ ఎం.పి.టి.సి. కొమ్ము భూమయ్య, మరో వ్యక్తి గుంజ లక్ష్మణ్ లు ఈనెల 01 వ తేదీ గురువారం నాడు అరెస్ట్ కాబడి గౌరవ కోర్టులో హాజరు పరచగా, గౌరవ మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించగా ప్రస్తుతము కరీంనగర్ జైలులో వున్నారు. ఇదిలా ఉండగా ఈ కేసులో తదుపరి విచారణ కోసమై కరీంనగర్ రూరల్ పోలీసులు నిందితులిద్దరిని జైలునుండి బుధవారంనాడు ఉదయం 10 గంటలనుండి గురువారం ఉదయం 10 గంటల వరకు 24 గంటల పోలీస్ కస్టడీకి తీసుకుని విచారిస్తున్నారు. విచారణలో భాగంగా దీటి మధు ఇంటిస్థలం ఆక్రమణకు పాల్పడినందుకు నమోదుకాబడిన కేసులో మరింత విలువైన సమాచారం సేకరించేందుకు ఇద్దరు నిందితులైన కొమ్ము భూమయ్య మరియు గుంజ లక్ష్మణ్ ల, తీగలగుట్టపల్లిలోని ఇరువురి ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో కేసుకు సంబంధించిన విలువైన ఇతర డాక్యుమెంట్ లు మరియు ఇతర ఆధారాలు సేకరించారని సమాచారం.

# అద్దె భవనాలను పరిశీలించిన ఎంపీపీ

**సూర్య గన్నేరువరం**



మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కృషితో గన్నేరువరం మండలానికి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం మంజూరు అయినాయి.దానికి గాను తాత్కాలిక తరగతులు నిర్వహించడానికి అద్దె భవనాలను ఎంపీపీ లింగాల మల్లారెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి ,జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్,మాజీ సర్పంచ్ బేతెల్లి రాజేందర్ రెడ్డి,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో ప్రారంభమైన ప్రత్యేక పారిశుద్య కార్యక్రమం

**సూర్య, చొప్పదండి**



మండలంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం బుధవారం ప్రారంభం అయింది.రుక్మాపూర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ తహశీల్దార్ నరేందర్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్ని గ్రామ పంచాయితీలలో 7-2-2024 నుండి 15-2-2024 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో ప్రత్యేక కార్యక్రమం గా ప్రభుత్వ స్థలాలు పాఠశాల, అంగన్వాడి, ఆరోగ్య కేంద్రం , సెగ్రిగేషన్ షెడ్ , రైతు వేదిక, నర్సరీ , పల్లె ప్రగతి వనాలు , వైకుంఠ ధామం , క్రీడ మైదానం లను సందర్శించారు. గ్రామంలో ఎక్కడ కూడా చెత్త చెదారం , మట్టి కుప్పలు పేరుకు పోకుండా గుర్తించి వాటిని త్వరితగతిన పారిశుధ్య కార్మికులు వెంటనే శుభ్రం చేయాల్సిందిగా సూచించారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన ఈ కార్యక్రమాన్ని రోజు వారి కార్యక్రమాలు జరుపుకుంటూ 15 వ తారీఖు వరకు దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మెహతబ్, మండల సర్వేయర్ జీవన్ రెడ్డి, పల్లె దవాఖాన డాక్టర్, ఏఎన్ఎం లక్ష్మి, అంగన్వాడీ టీచర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయానికి 1,18,116 రూపాయల విరాళం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయానికి పట్టణానికి చెందిన యజమాని పైడ అర్చన - మహేష్ దంపతులు (మహేష్ సూపర్ మార్కెట్ యజమాని) అన్నదానం కొరకు 1,18,116 రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు బొడిగె వెంకటేష్ మాట్లాడుతూ పైడ మహేష్ కుటుంబానికి కృతజ్ఞతలు తేలుపుతూ ఇంకా దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గొల్లపెల్లి శ్రావణ్ కుమార్, ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బొడిగె వెంకన్న, కోశాధికారి దండె సత్యానందం, ఉస్కె రాజశేఖర్ రెడ్డి, వెల్మ విజేందర్ రెడ్డి, కట్ట సత్యం తదితరులు ఉన్నారు.

# రమాబాయి అంబేద్కర్ గారి త్యాగం మరువలేనిది

**- AIAYS మండల అధ్యక్షులు పారునంది జలపతి**

**సూర్య తిమ్మాపూర్**

త్యాగానికి మారుపేరు రమాబాయి అంబేద్కర్ అని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు పారునంది జలపతి అన్నారు.బుధవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ తమ జాతి మేలు కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసే ప్రతి పనిలోనూ రమాబాయి సహకరించిందని దానివల్లనే అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని రచించారని,ఆమె త్యాగం వల్లనే ఈరోజు అంబేద్కర్ చరిత్ర చిర స్థాయిగా నిలిచిందనిఅన్నారు. బహుజన సమాజ హిత కోసం తన నలుగురు బిడ్డలను త్యాగం చేసిన మహోన్నతమైన మాతృమూర్తి రమాబాయి అంబేద్కర్ అనిఅన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాధించిన విజయాల వెనుక రమాబాయి అంబేద్కర్ శ్రమ, పట్టుదల ఎంతో ఉంది. అంబేద్కర్ మానసికంగా,ఆర్థికంగా నిలిచి ఎన్నో రకాల కష్టాలను ఎదుర్కొని జీవితాంతం అంబేద్కర్ లక్ష్య సాధన కోసం పోరాడిన మహనీయురాలని కొనియాడారు.

# కెల్విన్ హాస్పిటల్ లో అతితక్కువ ధరలో అరుదైన శస్త్రచికిత్స

**- కడుపు నుండి 5 కేజిల కంతిని బయటకు తీసిన వైద్యబృందం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం గంగారాం తండాకి చెందిన 24 సంవత్సరాల మహిళా గత కొంత కాలంగా కడుపు నొప్పితో తీవ్రమైన అనారోగ్యంతో బాధ పడుతుంది. ఈ క్రమంలో వివిధ పట్టణాలలోని ఆసుపత్రులలో వైద్యులను సంప్రదించగా హైద్రాబాద్ వెళ్లాలని సూచించారు. బంధువుల ద్వారా కెల్విన్ హాస్పిటల్ వైద్యులను సంప్రదించారు. ఇక్కడి వైద్యులు డా. ప్రశాంత్ దొంతుల, డా. సురేష్ కుమార్ చింత,డా.గౌతమ్,డా త్రివిక్రమ్ లు పరీక్షించి అండాశయ కంతిగా గుర్తించారు. 4 యూనిట్ల రక్తం ఎక్కించి ఆపరేషన్కు తీసుకున్నారు. వైద్యబృందం 4 గంటల సేపు శ్రమించి 5 కిలోల అండాశయ కంతిని కడుపు నుండి విజయవంతంగా తొలగించారు. అతి తక్కువ ధరలో వైద్యం అందించిన కెల్విన్ హాస్పిటల్ మేనేజ్మెంట్ డా.సురేష్ కుమార్, డా. ప్రశాంత్, అడ్మినిస్ట్రేటర్స్ రాకేష్, సిద్ధు, హాస్పిటల్ సిబ్బందికి పేషెంట్ బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.



# మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో వీడ్కోలు సభ

**సూర్య కరీంనగర్ రూరల్**

చామనపల్లి గ్రామంలో సర్పంచ్ పదవి కాలం ముగిసిన సందర్భంగా బుధవారం గ్రామ పంచాయితీ వద్ద ఉప సర్పంచ్ గ్రామ వార్డ్ సభ్యులకు, పారిష్యుద్ధ కార్మికులకు,అంగన్వాడీ సిబ్బందికి సర్పంచ్ ఆధ్వర్యంలో వీడ్కోలు సభ జరిగింది.ప్రతి ఒక్కరిని శాలువా తో సత్కరించి మహిళా వార్డ్ సభ్యులకు చీరెలు అందించారు.కార్యక్రమంలో సర్పంచ్ బోగొండ లక్ష్మి ఐలయ్య,ఉప సర్పంచ్ దావు నిర్మల మహిపాల్ రెడ్డి,కార్యదర్శి ప్రభాకర్,లైన్ మెన్ రాజు,వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా పూర్తయిన క్యాన్సర్ అవగాహన,క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతిమ క్యాన్సర్ ఇన్సిట్యూట్, చల్మేడ క్యాన్సర్ ఇన్సిట్యూట్ వారి సహకారంతో కరీంనగర్ టీటీడీ కళ్యాణ మండపంలో ఈనెల 4 నుంచి ఈ రోజు 7 వరకు మహిళలకు క్యాన్సపై అవగాహన, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరం నాల్గవ రోజు విజయవంతంగా పూర్తి అయింది.కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సతీమణి డాక్టర్ బోయినపల్లి మాధవి పర్యవేక్షణలో నాలుగు రోజుల పాటు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా , మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ సతీమణి డాక్టర్ బోయినపల్లి మాధవి మాట్లాడుతూ నాలుగు రోజుల పాటు 846 మంది కి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఇందులో పాప్సిమియర్-486, సోనోగ్రఫీ-316, కాల్ఫోస్కోపి-63, మామోగ్రఫీ-116 పరీక్షలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. నాలుగు రోజుల పాటు నిర్వహించిన మహిళలకు క్యాన్సర్ అవగాహన, క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి విశేష స్పందన వచ్చిందని పేర్కొన్నారు. ఈ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్న వారికి ఈనెల 12 న క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల ఫలితాలకు సంబంధించిన పత్రాలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతిమ, చల్మేడ వైద్య బృందం సభ్యులు పాల్గొన్నారు.

### సైబర్ నేరాల పట్ల అప్రమత్తత -

# సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

**- ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగరూకత దివస్ - సైబర్ సెల్ డీఎస్పీ రంగారెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలమేరకు సైబర్ నేరాలు పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సైబర్ సెల్ డిఎస్పీ రంగారెడ్డి తెలిపారు. జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి , సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యం అని సైబర్ సెల్ డిఎస్పీ అన్నారు. అందులో



బాగంగా విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఆద్వర్యంలో లిసైబర్ జాగక్త దివస్‌లి అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన, నివారణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుత కాలంలో వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి. ఈ యెక్క కార్యక్రమ%శీ% లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.




## కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయలి

**- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ముక్రం**

**సూర్య జగిత్యాల టౌన్**



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన బంధును విజయవంతం చేయాలని ఏ ఐ టి యూ సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం కోరారు. ఈమేరకు బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం భవన నిర్మాణ జిల్లా కార్యదర్శి రామిల్ల రాంబాబు లు కలిసి,సమ్మె నోటీసు ఇచ్చారు. ఈనెల 16న కార్మికుల సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొనలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు కిరణ్, మహేష్, దేవదాస్, రమేష్, రాములు ,అతిక్, ధర్మయ్య , సమీర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కోసం ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

2024-25 విద్య సంవత్సరానికి గాను బెస్ట్ ఆవేలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్) పథకములో భాగంగా, ఉత్తమ పాఠశాలలను ఎంపిక చేయడానికి, జగిత్యాల జిల్లాలోని ప్రైవేటు ఆంగ్లమాధ్యమ పాఠశాలల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రెసిడెన్షియల్ పథకంలోని విద్యార్థులకు ట్యూషన్, హాస్టల్ వసతి, భోజన వసతితో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకములకు గాను ప్రతి విద్యార్థికి రూ.42,000 చొప్పున చెల్లిస్తామన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ నాన్-రెసిడెన్షియల్ పథకములో విద్యార్థులకు ట్యూషన్ తో పాటు రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకములకు గాను ప్రతి విద్యార్థికి రూ.28,000 చొప్పున చెల్లించబడునన్నారు. ధరఖాస్తు ఫారములు కొరకు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయము మొదటి అంతస్తులో 128 నెంబరు కార్యాలయంలో సంప్రదించగలరని, పూర్తి చేసిన దరఖాస్తు పారములు ఈ నెల 29 వరకు మాత్రమే ఈ కార్యలయములో స్వీకరించడం జరుగుతుందన్నారు. ఇట్టి అవకాశమును జగిత్యాల జిల్లాలోని ప్రైవైట్ ఆంగ్లమాధ్యమ పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు

## బాల్క సుమన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**సూర్య ఇబ్రహీంపట్నం**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెన్నక్కి తిసుకోని ముఖ్యమంత్రి కీ క్షమాపణ చెప్పాలని జగిత్యాల జిల్లా ఇబ్రహిపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం గ్రామం లో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతు బల్క సుమన్ ఎంపి,ఎమ్మెల్యే గా చేసి రాజంగ బద్ధం గా మాట్లడాల్సిన వ్యక్తి ఇష్టరాజం గా ప్రవర్తిచటం అతని అహంకారం కు నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేనీ పక్షంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతరన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాంపెల్లి వెంకటద్రి,గుమ్మల రమేష్, బుర్రి ముత్యం, తరి రామనుజం, మాట్ల రవితేజ, బస మనిష్,బుర్రి నర్సయ్య పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం కందేనకుంట నివాసి అయిన ఎదుల నర్సయ్య కు చెందిన ఎద్దు తాళ్లధర్మారం గ్రామంలోని తన వ్యవసాయ భూమి వద్ద బుధవారం ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ కు తగిలి కరెంట్ షాక్ తో మృతి చెందింది. సమాచారం అందుకున్న ట్రాన్సకో ఏ ఈ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. నష్టపరిహారం వచ్చేవిధంగా చూస్తామని రైతుకు హామీ ఇచ్చారు.

## వల్లంపల్లి లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**సూర్య మేడిపల్లి**



బితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వారం రోజుల పాటు సాగే ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా మండలంలోని వల్లంపెల్లి గ్రామంలో భుధవారం రోజు స్పెషల్ ఆఫీసర్ ఆనంద్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా గ్రామంలో పాదయాత్రగా వెళుతూ గ్రామ సమస్యలను గుర్తించి శ్రమదానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఇళయ చంద్ర,గ్రామ పంచాయతీ సిబ్బంది,ఎంపీటీసీ నాయిని మమత రవి,మేడిపల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సాయిని గంగారెడ్డి,అంగన్వాడీ లు గంగజమున,లక్ష్మి, భాలా భారతి,వి ఓ ఏ లు రాణి,లాయశ్రీ,ఆశా వర్కర్లు అక్షయ,రేణుక,కోప్షన్ మెంబర్ రుద్ర పుష్ప,మహిళలు,ప్రజలు పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటుంబానికి అండగా నిలిచిన పాత్రికేయులు,దస్తావేజు లేఖర్లు.

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం ధావన్ పల్లి గ్రామానికి చెందిన మాలవత్ వెంకటేష్ అనే పాత్రికేయుడు ఇటీవల వాహన ప్రమాదానికి గుర్రై,తీవ్రమైన గాయాల పాలయ్యి జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.కాగ రాయికల్ ప్రెస్ క్లబ్ జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 24 వేల రూపాయలను, అలాగే దస్తా వెజ్ లేఖరులు సింగిడి శంకరయ్య 10,000,మహమ్మద్ రషీద్ 10,000 ఇమ్మడి విజయ్ కుమార్ 5000, చౌడ రపు సతీష్ 5000,కొండ కళ్యాణ్ 2000,ఇవ్వగా మరో ముగ్గురు వెయ్యి రూపాయల చొప్పునమొత్తం 36 వేల రూపాయల నగదు ను వెంకటేష్ సతీమణి కి ఆసుపత్రి దగ్గర అందజేశారు.ఈ కార్యక్రమంలో రాయికల్ ప్రెస్ క్లబ్ జే ఏ సీ అధ్యక్షులు వాసరి రవి,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్,ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్, కోశాధికారి మచ్చ శేఖర్, పాత్రికేయులు కళ్లెం శ్రీనివాస్,యచామనేని కిరణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఎన్నారై పాలసీతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..

**- గల్ఫ్ దేశాల్లో పర్యటించాలని సీఎం రేవంత్ కు ఆహ్వానం**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రాబోయే బడ్జెట్ లో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావుకు టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి బుధవారం సచివాలయంలో ఒక వినతిపత్రం సమర్పించారు. సమగ్ర ఎన్నారై పాలసీతో కూడిన గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మార్చి నెలలో గల్ఫ్ దేశాలు పర్యటించాలని గల్ఫ్ కార్మికులు కోరుతున్నారని భీంరెడ్డి వివరించారు. సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ రావు గల్ఫ్ కార్మికుల సంక్షేమం, గల్ఫ్ దేశాల పర్యటన గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసికెళతానని అన్నారు.

## పరామర్శ

**సూర్య మేడిపల్లి**



మండలంలోని దమ్మన్న పేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీటీసీ ఏనుగు రమేష్ రెడ్డి తల్లి మళ్లవ్వ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని చందుర్తి జెడ్ పి టి సీ నాగం కుమార్ బుధవారం రోజు కలిసి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట వేములవాడ నియోజక వర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ధర్మపురి శ్రీనివాస్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మెన ప్రశాంత్, కల్లెడ వినయ్,వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి లు ఉన్నారు.

## విద్యార్థులు విద్యతోపాటు సేవ కార్యక్రమాల్లో ముందుండాలి

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**సూర్య -కోరుట్ల**



విద్యార్థులు విద్యతోపాటు గ్రామీణ ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు చేసి ముందుండాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం మండలంలోని ఐలాపూర్ గ్రామంలో కోరుట్ల వెటర్నరీ కాలేజ్ ఆధ్వర్యంలో వారం రోజులు గా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ క్యాంపుముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి విద్యార్థులు తమ తల్లిదండ్రుల కు గొప్ప పేరు సంపాదించాలని అన్నారు. విద్య వైద్య విషయంలో ఎలాంటి అవసరం ఉన్నా ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉండి ఆదుకుంటానని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ ,సర్పంచ్ పిడుగు రాధా సంగయ్య ,ఎంపీటీసీ బోడ గంగాధర్ ,పశు వైద్య కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు ప్రపంచ రికార్డులు పొందిన సూక్ష్మ కళాకారుడు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ సూక్ష్మ కళాకారుడు గుర్రం దయాకర్ అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా 16200 బియ్యం గింజలతో అయోధ్య రామ మందిర నమూనాను నిర్మించగా ఈ మందిరం కు మూడు ప్రపంచ రికార్డులు నమోదు అయ్యాయి. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో భారత్ వరల్డ్ రికార్డ్స్, టాలెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంబంధించిన ప్రతినిధుల సమక్షంలో రికార్డు కు సంబంధించిన సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రముఖ సినీ నటుడు, రాజకీయ నాయకుడు మాజీ మంత్రి డా.బాబు మోహన్, వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్..

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జిల్లా DCRB ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన బి. శ్రీనివాస్ ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి పూల బొకే ను అంద జేశారు.

# సాధారణ ప్రసవాలు పెంచాలి....

## - కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటి కాన్పు సాధారణ ప్రసవాలు పెరిగే దిశగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని, సాధారణ ప్రసవం వల్ల కలిగే లాభాలను గర్భిణీ స్త్రీలకు వివరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వైద్యాధికారులకు సూచించారు. బుధవారం పెద్దపల్లిలోని మాతా శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించిన కలెక్టర్ రోగులకు అందుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా మంచి వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగే దిశగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని, మొదటి కాన్పు సాదరణ ప్రసవం అయ్యేలా అవసరమైన వ్యాయామాలు గర్భిణీ స్త్రీలతో చేయించాలని, సాధారణ ప్రసవం వల్ల కలిగే లాభాలను వారికి విస్తృతంగా వివరించి, సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించేలా చూడాలన్నారు. ఆసుపత్రి తనిఖీ చేస్తున్న సమయంలో పెద్దపల్లి మండలం చిన్న బొంకూరుకు చెందిన బాలసాని లావణ్య, సంపత్ దంపతులకు రెండవ కాన్పులో కవలలు ఆడపిల్లలు జన్మించారని తెలిసి, వారిని కలిసి నేటి సమాజంలో ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఈ కవల పిల్లలు భవిష్యత్తులో పెద్ద ఎత్తున రాణించి ఎదుగుతారని కలెక్టర్ దీవించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పదిలో వంద శాతం ఉత్తీర్ణత కోసం కృషి చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలనీ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మెరాజ్ మహమూద్ ఉపాధ్యాయులను కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లిలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ను బుధవారం సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి బుధవారం జిల్లా అధికారులు పాఠశాలలను సందర్శించి పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత, మధ్యాహ్న భోజన వసతులు, విద్యా బోధన, విద్యార్థుల హాజరు పరిశీలించి జిల్లా కలెక్టర్ కు రిపోర్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. స్కూల్ లో విద్యార్థుల చదువు, హాజరు పట్ల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి ని అడిగి తెలుసుకొన్నారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం వంటగది, స్టోర్ రూమ్ లను తనిఖీ చేసి రిజిస్టర్ లను పరిశీలించారు. స్కూల్ ఆవరణలో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు రుచికరమైన, వేడిగా ఆహారం అందించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రిన్సిపాల్, సంబంధిత ఉపాధ్యాయులను కోరారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి , సంబంధిత ఉపాధ్యాయులు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయసిబ్బంది సయ్యద్ అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## కచర దొర మెప్పు కొరకు పుల్కా కాకు బాల్క

### - బాల్క వైఖరిపై భగ్గుమన్న మండల కాంగ్రెస్ నేతలు

**సూర్య జాలపల్లి**



మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మెప్పు కొరకు పుల్కా కాకు, పద్ధతి మార్చుకో లేకుంటే తాటా తీస్తామని మండల కాంగ్రెస్ శ్రేణులు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను హెచ్చరించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి ప్రాంతంలో బుధవారం చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ శ్రేణులు దహనం చేశారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ మాజీ ప్రెసిడెంట్ మానుమండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి బాల్క సుమన్ కు లేదని భేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పకుంటే,సీఎంపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు అందరం కలసి చెన్నూరు నియోజకవర్గంలో నీ తాట తీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ మహ్మద్,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్ పాషా కందుకూరి అంజయ్య, కోరేపు సంపత్,కొండ్ర సంతోష్,కొంకటి భూషణం, చీదురు శ్రీనివాస్,ముమ్మడి రవి చొప్పరి సంతోష్,నెరువట్ల రమేష్,దస్తగిరి,చింతమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పై శ్రద్ధ తీసుకోవాలి

### - ఎంపీవో సుదర్శన్

**సూర్య-పెద్దపల్లి రూరల్**



గ్రామంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీ ఓ , గ్రామ ప్రత్యేక అధికారి సుదర్శన్ అన్నారు. మండలంలోని చీకురాయి గ్రామంలో జెడ్పిటిసి రామ్మూర్తి తో పాటు ఆయన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సానిటేషన్ పై పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సంపత్ కార్యదర్శి , అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు ,ఏఎన్ఎంలు తదితరులు ఉన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు.

**సూర్య ఓదెల**



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం రోజు పోత్కపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో మండల స్థాయి సైన్స్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో భాగంగా మండలంలోని పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. వారికి వివిధ విభాగాల్లో పెయింటింగ్ ,కవితలు ,పాటలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతి కేటగిరి నుంచి ఒక్కొక్క విద్యార్థిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన వారిలో ఆర్ అక్షిత జెడ్ పి హెచ్ ఎస్ కనగర్తి విద్యార్థినీ పాటల విభాగంలో ఎంపిక కాగా, రోషన్ జెడ్ పి హెచ్ ఎస్ పోత్కపల్లి కవితల విభాగంలో ఎంపికయ్యారు. పి అభిగ్న టి ఎస్ ఎం ఎస్ ఓదెల విద్యార్థి ఉపన్యాసం పోటీల్లో, పసియా తబస్సుమ్ జెడ్ పి హెచ్ ఎస్ పోత్కాపల్లి విద్యార్థిని పెయింటింగ్ విభాగంలో ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం ఎన్ ఓ ఓదెల, వై రమేష్ జెడ్ పి హెచ్ స్ కనగర్తి, బి సాంబయ్య పోత్కపల్లి సమక్షంలో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు జి వెంకటరమణ, జి రఘుపతి ,అమృత కిషోర్, వంశీకృష్ణ, రామచంద్రం ,జయ ,విష్ణు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన రైతుల భూములకు ప్రభుత్వం మార్కెట్లో ఉన్న ధర కట్టివ్వాలి

**సూర్య మంథని**



మంథని మండలంలోని పుట్టపాక గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవేలో భూములు కోల్పోతున్న రైతులు తమ భూములకు ప్రవేట్ మార్కెట్లో ఉన్న ధర కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ లో నేషనల్ హైవే లో భూములు కోల్పోతున్న రైతులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే మా భూముల నుండి పోతున్న సందర్భంగా ప్రభుత్వ మార్కెట్ రేటు తక్కువగా ఉన్నందున ప్రైవేట్ మార్కెట్ రేటు ప్రకారం ఎకరానికి 30 నుండి 40 లక్షలు ఇప్పించి మమ్మల్ని ఆదుకోగలరని వారు పేర్కొన్నారు. ఇల్లు కోల్పోతున్న వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కూడా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు భూ సేకరణ సమావేశంలో గ్రామస్తులు భూములు ఇచ్చుటకు ఒప్పుకోకపోయినా ఒప్పుకున్నట్లు అధికారులు పేర్కొన్నారని అది అవాస్తమని వారు తెలిపారు. మాకు ప్రవేట్ మార్కెట్ రేట్ ప్రకారం ఇవ్వనిచో మేము భూములు ఇవ్వమని, నేషనల్ హైవే రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకుంటామని అవసరమైతే ఆత్మహత్యలకు కూడా సిద్ధంగా ఉంటామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రోడ్డ శ్రీనివాస్, పుట్టపాక గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం.

### - తహసిల్దార్ జాహెద్ పాషా.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామని గంగారం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి తహసిల్దార్ జాహెద్ పాషా అన్నారు. బుధవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 15 వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామములో తిరిగి వీధులను శుభ్రపరచి, మురికి కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. మంచినీటి ట్యాంకులను శుభ్రపరిచారు. 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించడానికి గ్రామ సభ నిర్వహించి, సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మామిడి రమేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలి

### -ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలని ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాల్లో భాగంగా ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని బేస్ వర్క్ షాప్ నందు బుధవారం నిర్వహించిన సమావేశానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడం లో భాగంగా సంబంధిత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో,భద్రతతో విధులు నిర్వహించాలని అన్నారు. నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడం తో పాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో అందరము భద్రతతో విధులు నిర్వహిస్తూ,వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 77 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రత తో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఇట్టి అవగాహన సమావేశాలను మూడు బదిలీ(షిఫ్ట్) లలో గల ఉద్యోగులకు తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పాలపర్తి ఎలీషా, ఫైనాన్స్ ఏజీఎం పి. శ్రీనివాసులు, ఐఈడీ డీజీఎం కాళెపు చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, ఏఐటియుసి ప్రతినిధి డి. టి. రావు, ఐఎన్టియుసి ప్రతినిధి జీ. తిరుపతి తో పాటు ఇతర అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య అందించేది ప్రభుత్వ కళాశాలలే

**సూర్య మంథని**



ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంథని బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం అన్నారు. బుధవారం మంథని పట్టణంలోనీ జడ్పీ హెచ్ ఎస్ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ అందుబాటులో ఉన్న తమ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్లో చేరితే చదువుతో పాటు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఉచిత విద్యతో పాటు ఉపకార వేతనాలు, అకాడమీ పుస్తకాలు అందివ్వడం జరుగుతుందన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న తమ కళాశాలలో చేరి బంగారు భవష్యత్తును బాటలు వేసుకోవాలన్నరు. అదే ఒరవడిని ఈ విద్యా సంవత్సరం కూడా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయు రాలు సుమలత, ఉపాధ్యాయుడు భరత్ రెడ్డి, అధ్యాపకులు శ్రీధర్ రావు, తిరుమల్, తిరుపతి, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, మానస పాల్గొన్నారు.

## మెరిట్ జాబితాపై అభ్యంతరాలు తెలియజేయాలి....

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం పరిధిలోనీ జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద ఆయుష్ విబాగంలో ఖాళీగా ఉన్న ఆయుష్ వైద్యాదికారి-1, ఫార్మసిస్ట్-6, స్వీపర్ కమ్ నర్సింగ్ అర్డర్లీ-2 ల పోస్టుల ఉద్యోగ ప్రకటనకు సంబందించిన ప్రోవిజనల్ మెరిట్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఫిబ్రవరి 13 లోగా సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ బుధవారం తెలిపారు. ప్రోవిజనల్ మెరిట్ జాబితాను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నోటీసు బోర్డుపై, అలాగే జిల్లా వెబ్ సైట్ www.peddapalli. telangana.gov.in లో ఫిబ్రవరి 8న ఉదయం 11 గంటలకు ప్రదర్శించడం జరుగుతుందని, ఈ జాబితాపై అభ్యంతరాలు ఉన్న వారు సంబంధిత పత్రాలతో ఫిబ్రవరి 13 లోగా పరిష్కరించుకోవాలని,ఆ తదుపరి జాబితాలో ఎలాంటి సవరణలు చేయబడవనీ తెలిపారు.

# జిల్లాలో ఫిబ్రవరి 7 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

**(మొదటి పేజి తరువాయి)**

ధరూర్ లోని ఎస్సీ వాడలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జగిత్యాల జిల్లాలోని 383 గ్రామ పంచాయతీల్లో నిర్వహించడం జరుగుతుందని, అందుకోసం స్పెషల్ ఆఫీసర్లను, పంచాయతీ సెక్రెటరీ లను నియమించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల సహకారం, %వాం+% యూత్ భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పారిశుద్ధ్యంపై ఇంటింటికి అవగాహన కల్పిస్తూ, త్రాగునీటి పైన ఏమైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించడం, గ్రామ పంచాయతీ, %=ఔా% అధికారుల సహాయంతో వాటికి సత్వర పరిష్కార మార్గాలు చూపే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ భూములను గుర్తించి చెట్లు నాటడం జరిగిందని, ఆ చెట్లను ఏ విధంగా కాపాడుకోవాలని, ఈ సంవత్సరం నాటబోయే చెట్ల యొక్క గ్రీన్ యాక్షన్ ప్లాన్ కోసం నర్సరీని పరిశీలించి లోపం ఉన్నట్లయితే సరిద్దడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సంవత్సరం త్రాగునీటి పైన గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులకే కాకుండా గ్రామ పంచాయతీ అధికారులకు కూడా అధికారం ఇవ్వడం జరిగిందని, ఇంటింటికి నల్ల కనెక్షన్ ఉందా లేదా, అది ఎలా పనిచేస్తుంది, నాణ్యత ఉందా లేదా, క్లోరినేషన్ ఏ విధంగా జరుగుతుందని, ప్రభుత్వం ఆదేశాల మేరకు OHR ట్యాంకులను ప్రతీ నెల 1,11, 21 వ తేదీ శుభ్రం చేయాలని, ఈ పని జరుగుతుందా లేదా అని అధికారులు పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11 వ తేదిన OHR ట్యాంక్ లీకేజీలు ఉన్నాయా, బల్క్ వాటర్ సప్లై ఏ విధంగా జరుగుతుందని, ఇంకా నల్ల కనెక్షన్లు లేని ఇల్లు ఉన్నాయా గుర్తించడం జరుగుతుందని, క్లోరినేషన్ క్రమం తప్పకుండ జరుగుతుందా లేదా వీటన్నింటి పైన ప్రజల్లో అవగాహన కల్పిస్తూ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ సెక్రటరీలు , గ్రామ సిబ్బంది, ప్రజల సహకారంతో ఈ రోజు ప్రతి గ్రామాలలో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. సూపర్ వైజరీ అధికారులను, మండల స్పెషల్ ఆఫీసర్లను నియమించి ఈ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసే విధంగా తగిన ఏర్పాట్లు చేస్తామని, రానున్న సమయంలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరాలో ఎక్కడ ఇబ్బందులు లేకుండా చూస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాజ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, %వాం+% మహిళలు, గ్రామస్తులు, అంగన్ వాడీలు, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఈవీఎం ఎఫ్ ఎల్ సి నిర్వహణ

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జాతీయ ఎన్నికల సంఘం వారి ఆదేశాల మేరకు ఈవీఎం యంత్రాల మొదటి స్థాయి తనిఖీ పారదర్శకంగా ఇంజనీర్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల కొరకు నిర్వహిస్తున్న ఎఫ్.ఎల్.సి., వెబ్ కాస్టింగ్, ఈవియంలను భద్రపరచడం మరియు వెబ్ కాస్టింగ్ గదులను బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని



కరీంనగర్ జిల్లాలో వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఫిబ్రవరి 5 నుండి 9 వరకు ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో చేపడుతున్న ఎఫ్ఎల్ సి, ఎన్నికల ఏర్పాట్లను ఆమె పరిశీలించారు.ఎఫ్.ఎల్.సి నిర్వహణ, ఈవియంలో గోడౌన్ లో ఈవీయం బ్యాలెట్ యూనిట్( బి యు) కంట్రోలింగ్ యూనిట్(సి యు ),వివిపాట్ యంత్రాలను పరిశీలించడం జరిగింది. అలాగే ఈవీఎం గోడన్ లో రానున్న ఎన్నికల కొరకు ఈవీఎం యంత్రాలు, వి వి ప్యాట్ ఎఫ్ ఎల్ సి ఏర్పాట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్వయంగాకలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్ కరీంనగర్ ఆర్డిఓ కె.మహేశ్వర్ బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి వేదిర రాజ మల్లయ్య, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కళ్యాణ ఆగయ్య, బిఎస్పీ ప్రతినిధి గాలి అనిల్ ఎం. ఐ.ఎం బర్కత్ అలి తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ చొప్పదండి లో ఫేస్ సెట్టింగ్ యాక్టివిటీ

**సూర్య, చొప్పదండి**



నవోదయ విద్యాలయ సమితి ప్రకారం పాఠశాల యొక్క అకాడమిక్ సామాజిక సాంస్కృతిక, కమ్యూనిటీ ఆధారిత వాతావరణ కార్యకలాపాల పరిపుష్టిత కొరకు పేస్ సెట్టింగ్ ఆక్టివిటీస్ లక్ష్యం అని నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ పి. మంగతాయారు అన్నారు. నవోదయ విద్యాలయ విద్యార్థులకు మాత్రమే కాకుండా, వనరులను పంచుకోవడం ద్వారా పొరుగున ఉన్న గ్రామీణ ప్రాంత పాఠశాలల పిల్లలకు కూడా అభివృద్ధి అవకాశాలను అందించే, వేగాన్ని నిర్దేశించే సంస్థలుగా, విద్యా నైపుణ్యానికి కేంద్రాలుగా ఉన్నాయని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ చొప్పదండి,జిల్లా పరిషత్ హై స్కూల్ అర్నకొండ లోని 80 మంది విద్యార్థినీ విద్యార్థులను, ఉపాధ్యాయులను నవోదయ విద్యాలయానికి అహ్వానించి విద్యాలయలోని బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, జూనియర్ సైన్స్ లేబరేటరీలను వారితో షేర్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్ అందజేయడం జరిగందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పేస్ సెట్టింగ్ కో అర్డినేటర్ శ్రీ. టీ.మ్. కె. రాయుడు,పేస్ సెట్టింగ్ ఇంఛార్జి గోకా నాగేశ్వర రావు,ఆర్ట్స్ టీచర్, పేస్ సెట్టింగ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# అంగన్వాడీలో రాగి లడ్డు పంపిణీ

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం తడగొండ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు ఫిబ్రవరి మాసంలో వారానికి ఒకసారి రాగి లడ్డు పంపిణీ బుధవారం చేపట్టారు. పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే గర్భిణీలు సమీపంలోని అంగన్వాడి కేంద్రాలకు తప్పనిసరిగా వెళ్లి అక్కడ అందించే పోషక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రమేష్ ,ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి ,కార్యదర్శి మల్లేశం, అంగన్వాడీ టీచర్ రాజమణి ,మహిళలు, గర్భిణీలు ,బాలింతలు పాల్గొన్నారు.



# పంచాయతీ మాజీ పాలకవర్గానికి సన్మానం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మడిపల్లి గ్రామ మాజీ పంచాయతీ పాలక వర్గానికి ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో, గ్రామ ప్రత్యేక అధికారి ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య సమక్షంలో ఘన సన్మానం చేశారు. గత ఐదు సంవత్సరాలు గా మడిపల్లి రామ అభివృద్ధి లో కీలక పాత్ర వహించి పదవీ కాలం పూర్తి చేసినందున సన్మానించినట్లు ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో పంచాయితీ పాలకవర్గం పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య, చైర్మన్ సూత్రాల శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు గుండ మల్లికార్జున, ఉపాధ్యాయురాలు ఎనగంటి కవిత,లు గ్రామ సర్పంచ్ అడిగొప్పుల రాణీ మోహన్, ఉప సర్పంచ్ పిట్టల సురేష్, వార్డు సభ్యులు సిరిసెట్టి ఐలయ్య, బుర్ర రాజేశం, చప్పదండి సునిత సదయ్య, ఫర్వీనా రఫీక్, కొక్కుల శంకర్, కో ఆప్షన్ సభ్యులు పిట్టల భూమయ్య, సుల్తానొద్దీన్,దేవాలయ కమిటీ చైర్మన్ కట్కూరి మల్లయ్య లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య మాట్లాడుతూ దేశ అభివృద్ధి లో గ్రామాలు కీలకపాత్ర వహిస్తాయని, అందుకు గ్రామ పాలక వర్గం ఎంతో కృషి చేస్తున్నాయన్నారు. మడిపల్లి గ్రామంలో గత ఐదేళ్ల కాలంలో అభివృద్ధి చేసిన మాజీ పాలకవర్గాన్ని అభినందించారు.

# జమ్మికుంటలో పర్యటించిన అడిషనల్ కలెక్టర్

**సూర్య జమ్మికుంట**

అడిషనల్ కలెక్టర్ ప్రఫోల్ దేశాయ్ జమ్మికుంట పట్టణాన్ని సందర్శించారు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని గ్రంధాలయం సందర్శించి పాఠకులతో మాట్లాడి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు పోటీ పరీక్షల కోసం వచ్చే నిరుద్యోగులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సూచించారు జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల శ్రీ సాయి మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల పునర్ ప్రారంభం కోసం విజ్ఞప్తి రాగా పాఠశాల ను పరిశీలించారు పాఠశాల పూర్వాపరాలను తెలుసుకున్నారు ఆయన వెంట ఆర్డీవో రాజు తాసిల్దార్ రజిని కలెక్టర్ ,మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు కమిషనర్ బి శ్రీనివాస్ సంక్షేమ అధికారిని సరస్వతి వ్యవస్థాపకులు సుత్రపు బుచ్చిరాములు ,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నూకపల్లిలో 100 ఎకరాల స్థలం కేటాయించడం జీవన్ రెడ్డి చేసిన తప్పు

## - జే ఎన్ టి యు, న్యాక్ కేంద్రం సైతం గుట్ట లల్లో ఏర్పాటు పూర్తిగా ఆయన వైఫల్యమే

## - ఎమ్మెల్సీ పై ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఫైర్

**సూర్య జగిత్యాల**

నూకపల్లిలో 100 ఎకరాల స్థలం పేద లకు కేటాయించడం జీవన్ రెడ్డి చేసిన పెద్ద తప్పు అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆరోపించారు. జగిత్యాల జిల్లా బి అర్ ఎస్ పార్టీ కార్యాలయం లో బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగిత్యాల పట్టణ నూక పల్లిలో 4520 డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి,520 ఇండ్ల కు పూర్తి స్థాయిలో కరెంట్ స్తంబాలు,ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి,టి ఆర్ నగర్ వద్ద 7 కోట్ల తో సంపు ఏర్పాటు చేసి,సరస్వతి టెంపుల్ వద్ద ఓవర్ హెడ్ టాంక్ కట్టి పూర్తి స్థాయిలో నీళ్ళు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రం లో ఎక్కడా లేని విధంగా జగిత్యాల లో కెసిఆర్,కవిత,కేటీఆర్ ల సహకారం తో 240 కోట్ల తో 4520 డబల్ బెడ్ రూం ఇండ్లు నిర్మాణం చెప్పట్టడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం 2009 లో నుకపల్లి లో 100 ఎకరాల్లో స్థలం సేకరించి, ప్రారంభించడం జీవన్ రెడ్డి చేసిన చాలా పెద్ద తప్పు అని అన్నారు. మౌలిక వసతులు లేని ప్రాంతం లో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం,అక్కడ స్థలం సేకరించడం వల్ల లబ్ది




దారులకు మౌలిక సదుపాయాలు లేక అక్కడికి వెళ్ళ లేని పరిస్తితి నెలకొందన్నారు. పేద ప్రజలకు నూక పల్లి లో కేటాయించడం మీ తప్పే అని ఆరోపించారు. చల్ గల్ లో జీవన్ రెడ్డి రాజకీయాలకు రాక ముందే వలంతరి క్షేత్రం ఉందని,చల్ గల్ లో కూడా ఇందిరమ్మ ఇండ్లు ఏర్పాటు అవకాశం ఉన్నా స్వార్థ పూరితంగా నుకపల్లి లో ఏర్పాటు చేశారని అన్నారు..42 సంవత్సరాలు మీరే జగిత్యాల లో అధికారం లో ఉన్నారు కదా ఎన్ని ఇండ్లు పేదల కోసం కట్టించారు చెప్పాలి అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,హౌసింగ్ మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి లను ఎమ్మెల్సీ రమణ తో వెళ్లి కలవడం,నిదులు మంజూరు చేయాలని కోరడం జరిగిందన్నారు ఇందిరమ్మ ఇళ్ల లో మీ హయాంలో ఇచ్చిన నాడు నుకపల్లి లో ప్రజలు ఉండే పరిస్తితి ఉందా,ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు. 520 ఇండ్లకు రోడ్డు కోసం మీ హయాంలో ఒక దాత ఇచ్చిన భూమి నేడు ఆక్రమించారు. మాజీ మంత్రి దీనిపై స్పందించాలి ,రోడ్డు కు పరిష్కారం చూపాలి అని డ్రైనేజీ సమస్య కు పరిష్కారం లభిస్తుంది అని అన్నారు. ఎంపి ఎన్నికలు దృష్ట్యా ఓట్ల రాజకీయం చేయవద్దు అని హితవు పలికారు . ప్రజలు మీకు సరిపడా అవకాశాలు ఇచ్చారు. ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్తితి లేదు. జగిత్యాల పట్టణం లో ప్రజలు బి అర్ ఎస్ పార్టీ కి పట్టం కట్టారు.మిమ్మల్ని ఓట్ల రూపంలో తిరస్కరించారు అని ^ర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా పేద వారి ఇండ్ల నిర్మాణనికి, వారు అక్కడ నివసించడానికి సహకరిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్,మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు ఓల్లెం మల్లేశం,కౌన్సిలర్ లు బొడ్ల జగదీష్, జుంబర్తి రాజ్ కుమార్,అల్లే గంగసాగర్,నాయకులు సింగ రావు, అడువాల లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని గట్టెక్కించాలి

**-సిరిసిల్లలో పవర్లూమ్, అనుబంధ రంగాలకు నిరంతరం ఉపాధి కల్పించాలి.**

**-తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ డిమాండ్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణంలో నెలకొన్న వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని నివారించే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, బతుకమ్మ చీరలు, ఇతర ప్రభుత్వ వస్త్రాలను ఆర్డర్ ఇచ్చి పవర్లుమ్ కార్మికులు , అనుబంధ రంగాల కార్మికులకు ఉపాధి కల్పించాలని తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరపాటి రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలో చేనేత జోలి శాఖ కార్యాలయం ముందు సిఐటియు అనుబంధ తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్,ఆసాముల సమన్వయ కమిటీ లఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ మాట్లాడుతూ బతుకమ్మ చీరలకు సంబంధించి 2022 - 2023 సంవత్సరానికి గాను పవర్లూమ్ కార్మికులకు రావాల్సిన 10 % యారన్ సబ్సిడీని వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల వస్త్ర సంక్షోభానికి గత ప్రభుత్వం అనుసరించిన విధానాలే కారణమన్న ఆయన గత 10 సంవత్సరాల కాలంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి శాశ్వత పరిష్కారం చూపే విధంగా



ప్రభుత్వం చర్యలు చేపట్టలేదు అన్నారు. పవర్ లోన్ పరిశ్రమకు తాత్కాలిక ప్రయోజనం చేకూర్చే విధంగా మాత్రమే గత ప్రభుత్వం, స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ మంత్రి కేటీఆర్ పనిచేశారని మండిపడ్డారు. గత సంవత్సరం బతుకమ్మ చీరలు ఉత్పత్తి పూర్తయిన నాటి నుండి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఆధారపడి పనిచేస్తున్న పవర్లూమ్ కార్మికులు , ఆసాములు , వార్పిన్ , వైపని, అనుబంధ రంగాల కార్మికులు సరైన ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సంక్షోభం కొనసాగితే సిరిసిల్లలో గతంలో మాదిరిగా మళ్లీ ఆకలి చావులు, ఆత్మహత్యలు పునరావృత్తం అయ్యే అవకాశం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభ నివారణకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని, బతుకమ్మ చీరల తోపాటు ప్రభుత్వ రంగ సంస్థలకు అవసరమయ్యే వస్త్రాల ఆర్డర్లు వెంటనే ఇవ్వాలని కోరారు. అదేవిధంగా కార్మికులకు శాశ్వత ఉపాధి కల్పనలో భాగంగా గత ప్రభుత్వం ప్రకటించి మధ్యలో ఆగిపోయిన వర్కర్ టూ ఓనర్ పథకాన్ని వెంటనే పూర్తి చేసి కార్మికులను యజమానులుగా మార్చాలని, సిరిసిల్లలో దాదాపు 5200 మంది కార్మికులకు రావలసిన బతుకమ్మ చీరల 10% యారన్ సబ్సిడీ వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ , జిల్లా అధ్యక్షులు కోడం రమణ,సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, నాయకులు అన్నల్దాస్ గణేష్ , ఆసాముల సమన్వయ కమిటీ అధ్యక్షులు సిరిసిల్ల రవీందర్ , మండల రాజు, వార్పిన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిరిమల్ల సత్యం , ఉడుత రవి, వైపని వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కుమ్మరి కుంట కిషన్ , రాము పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బెజగం సురేష్ , మోర తిరుపతి , కంది మల్లేశం , సబ్బని చంద్రకాంత్ , సందు పట్ల పోచమల్లు పవర్లూమ్ అనుబంధ రంగాల యూనియన్ నాయకులు , కార్మికులు , ఆసాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బోయినపల్లి మాజీ సర్పంచ్ దంపతులను ఘనంగా సన్మానించారు..

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లి మండల కేంద్రం లోని గ్రామపంచాయతీలో పంచాయతీ సర్పంచ్ ల పదవీకాలం ఈనెల 1న పూర్తి కావడంతో ప్రత్యేక అధికారిగా ఎంపీడీవో నల్ల రాజేందర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. సర్పంచి పదవి కాలం అయిపోయిన సందర్భంగా మాజీ సర్పంచ్ గుంటి లతా శ్రీ శంకర్ లను ప్రత్యేక అధికారి నల్ల రాజేందర్ రెడ్డి ,కార్యదర్శి రాజ సులోచన,సిబ్బంది ఘనంగా సన్మానించారు .మాజీ సర్పంచ్ గుంటి లతాశ్రీ శంకర్, ప్రత్యేక అధికారి నల్ల రాజేందర్ రెడ్డి తో పాటు కార్యదర్శి రాజ సులోచన పంచాయతీ సిబ్బంది అంగన్వాడి టీచర్ల ను,మాజీ వార్డు సభ్యులను ఆశ వర్కర్లను ఇతర సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ఐదేళ్ల పదవి కాలంలో తనకు సహకరించిన సర్పంచ్ గుంటి లతా శ్రీ శంకర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.మాజీ సర్పంచ్ గుంటి లతా శ్రీ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించిన ప్రజలకు ఎల్లకాలం రుణపడి ఉంటామని అన్నారు. ఐదేళ్లపాటు తనకు సహకరించిన పంచాయతీ సిబ్బంది అంగన్వాడి ఆశ ఫీల్డ్ అసిస్టెంట్ లతో పాటు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నల్ల రాజేందర్ రెడ్డి, కార్యదర్శి రాజ సులోచన ,సభ్యులు ఎడపల్లి శ్రీరాములు, వాసాల శ్రీనివాస్, నాయకులు బుద్ధ ప్రభాకర్ ఉన్నారు.

## అంగన్వాడీల ద్వారా రాగిలడ్డుల పంపిణి

**- వైస్ ఎం.పి.పి, గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు**

**సూర్య.ఇల్లంతకుంట.**



గర్భిణీలు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టిక లోపాలను నివారించేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రత్యేకంగా అందించే చిరు ధాన్యలతోచేసిన రాగిలడ్డులను పంపిణీ చేస్తుందని మండల వైస్ ఎంపిపి సుధగోని శ్రీనాథ్ గౌడ్,గ్రామపంచాయతీ ల స్పెషల్ ఆఫీసర్స్ అన్నారు.బుధవారం విలేజ్ హెల్త్ అండ్ న్యూట్రేషన్ డే కార్యక్రమంలో భాగంగా మండలంలోని గాలిపల్లిలో పల్లె ధవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంతో పాటు,రహీంఖాన్ పేట లో వైస్ ఎంపిపి సుధగోని శ్రీనాథ్ గౌడ్,గ్రామాల్లో పంచాయతీల గ్రామాల్లో స్పెషల్ ఆఫసర్స్ రాగి లడ్డులను, బాలామృతాన్ని పంపిణీ చేశారు.అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషక ఆహారాలను సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్య గ్రామంగా మండలంగా, జిల్లాగా పేరు తేవాలన్నారు. అదే విధంగా ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్ర%శీ%గా ఉంచుకునేలా పలు సూచనలు చేశారు.డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ, మురళీ కృష్ణ, ఏ ఎన్ ఎం బి ఆర్ సులోచన, అంగన్వాడీ సూపర్ వైజర్ శ్రీలేఖ,పంచాయతీ కార్యదర్శి అనీల్,అంగన్వాడీ టీచర్స్ ఎస్. విజయ, కే. సత్తమ్మ, డి. విజయ, ఆశ కార్యకర్తలు,ఆయాలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**సూర్య వేములవాడ**



సీఎం రేవంత్ రెడ్డిపై చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం కాంగ్రెస్ పార్టీ వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు స్వామి యాదవ్ మాట్లాడుతూ సుమన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఉద్యమం పేరిట అమాయక విద్యార్థులను బలి తీసుకున్న సుమన్ కు కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదని, తెలంగాణను లూటీ చేసే క్రమంలో ప్రాజెక్టుల పేరిట రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసింది మీ బి.ఆర్.ఎస్ పార్టీ కదా అని ప్రశ్నించాడు. ఇప్పటికైనా సుమన్ ముందు నీవు గడిలా పాలనను వీడి ప్రజాపాలనలోకి రా అప్పుడే నీకు జ్ఞానోదయమవుతుందని హితవు పలికాడు. కబర్దార్ బాల్క సుమన్ కాంగ్రెస్ పార్టీని గాని, సీఎం రేవంత్ రెడ్డిని గాని విమర్శిస్తే ఊరుకునేది లేదు ఎక్కడికక్కడ ఉరికించి కొడతాం జాగ్రత్త అంటూ హెచ్చరించాడు. ఇక మరోవైపు కాంగ్రెస్ పార్టీ గురించి కానీ సీఎం రేవంత్ రెడ్డి గురించి గానీ కనీస అవగాహన లేని వ్యక్తులు రేవంత్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్నారని, గడిలా పాలనను ప్రజా పాలనగా మార్చినందుకా దిష్టిబొమ్మ దగ్ధం అని ప్రశ్నించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్,సీనియర్ నాయకులు కూరగాయల కొమరయ్య, తూ%శీ% మధు, చిలుక రమేష్, నాగుల రాము గౌడ్, పాత సత్యలక్ష్మి,పీర్ మహమ్మద్, సోయినేని కరుణాకర్, వస్తాదు కృష్ణ, లింగంపల్లి కిరణ్, ఎర్ర శ్రావణ్ , మహాదేవుని అంజయ్య,విజయ్, రాజు, వనపర్తి శంకర్, షేక్ ఫిరోజ్, తౌట్ సాయి నక్క సాయి తదితరులు ఉన్నారు.

## హత్యాయత్నం కేసులో వ్యక్తి అరెస్ట్ రిమాండ్ కు తరలింపు.

**- సిరిసిల్ల డిఎస్పి ఉదయ్ రెడ్డి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

భూ తగాధాల్లో తలదూర్చి మధ్యవర్తిత్వం చేస్తూ డబ్బులు, భూమి డిమాండ్ చేయడమే కాకుండా హత్యాయత్నం చేసిన కేసులో ఒక వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు సిరిసిల్ల డిఎస్పి ఉదయ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల పట్టణం చంద్రంపేటకు చెందిన తుంగరాజు అనే వ్యక్తి పై పాతూరి రమణారెడ్డి అని విలేఖరి హత్యాయత్నానికి పాల్పడ్డారని డీఎస్పీ తెలిపారు. బాధితుడు తుంగ రాజుకు సంబంధించిన భూ సమస్యను పరిష్కరిస్తానని రమణారెడ్డి ఒప్పందం కుదుర్చుకున్నాడని, భూ సమస్యను పరిష్కరించకపోగా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తనపై హత్యాయత్నానికి పాల్పడ్డాడని బాధితుడు తుంగ రాజు ఫిర్యాదు మేరకు నిందితుడు రమణారెడ్డి పై కేసు నమోదు చేసినట్లు డి.ఎస్.పి వివరించారు. నిందితుడు రమణారెడ్డి సిరిసిల్ల కోర్టులో లొంగిపోగా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు రిమాండ్కు తరలించినట్లు డిఎస్పీ తెలిపారు.




## పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఎంపీపీ గంగంస్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య**

**సూర్య రుద్రంగి**



పోషక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అందుతుందని ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య లు అన్నారు. సిరి పోషణ్ కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో పోషక స్టాల్ ను ఏర్పాటు చేసి పోషక ఆహారంపై బాలింతలకు, గర్భవతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషక ఆహారం యొక్క ప్రాము ఖ్యత, గర్భిణీ మహిళల రక్తహీనత, పెరుగుదల, తల్లులు, పిల్లలలోని పోషక ఆహారం, అంటువ్యాధుల నివారణపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న పాలు, కోడిగుడ్లు, పౌష్టికాహారం, గర్భిణీలకు, బాలింతల కు అందిస్తున్న ఆరోగ్యలక్ష్మి సంపూర్ణ భోజన పథకం ద్వారా అందిస్తున్న పోషక ఆహారం తీసుకోని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనంతరం గర్భవతులకు, బాలింతలకు రాగి లడ్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ మమత, కార్యదర్శి రాందాస్, అంగన్వాడీ ఉపాధ్యాయులు జి.జ్యోతి, కె.మం జుల, ఎ.సరిత, ఎస్.అనసూయ, ఎ.కవిత, టి, శారద, రజిత, వసంత, సునితలతో పాటు గర్భవతులు, 6 నెలలు పిల్లల తల్లులు, మహిళలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన ప్రత్యేక అధికారి పుష్పలత

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం కోరెం లో ప్రత్యేక అధికారి పుష్ప లత పరిశుద్ధ కార్యక్రమాన్ని పరిశీలించి గ్రామ పంచాయతీలో శాఖల వారీగా సమా వేశం ఏర్పాటు చేసి ఎవరి బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.అనంతరం అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. పిల్లలకు అందించే పోషకాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం.లో ఎంపీటీసీ డబ్బు మమత సుజన్ రెడ్డి అంగన్వాడి సూపర్వైజర్ నిర్మల ,వార్డు సభ్యులు తడక పద్మ ,రేషన్ డీలర్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారిని సన్మానించిన ప్రజాప్రతినిధులు..

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం తడగొండ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి గా బాధ్యతలు తీసుకున్న రమేష్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి మల్లేశం, నాయకులు మహమ్మద్ హుస్సేన్, గుడి శేఖర్ రెడ్డి ,దయ్యాల మహేష్, చింతలకోటి మహేష్, మండల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన కౌన్సిలర్

**సూర్య వేములవాడ**

వేములవాడ మున్సిపల్ 15వ వార్డ్ బిజెపి కౌన్సిలర్ తిరుమల్ రెడ్డి కవిత బుధవారం వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆయన ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాంగరం వెంకటస్వామి, చిలుక రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తుకు పునాది వేసే ప్రతి పనిలో బాలికలు చురుకుగా పాల్గొనాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రేపటి భవిష్యత్తుకు పునాదివేసే ప్రతి కార్యక్రమంలో బాలికలు చురుకుగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జ్యోతిబాహపులే గ్రౌండ్ లో సంక్షేమ శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన నేషనల్ గర్ల్ చైల్డ్ డే 2024 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్చహించిన చిత్రలేఖనం పోటీలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 6 నుండి 9 వరకు చదువుతున్న సుమారు 261 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని వివిధ చిత్రాలను గీయగా, వారితో పాటు కలెక్టర్ బాలిక చిత్రాన్ని గీశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, నేషనల్ గర్ల్ చైల్డ్ డే శుభాక్షాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనాడానికి ఆసక్తిని కనబరిచి



అద్భుతమైన చిత్రాలను గీయడానికి వచ్చిన బాలబాలికలను చూసి చాలా సంతృప్తిగా ఉందని, అందరు ఉత్సాహంగా బృందంగా కలిసి ఎ పని చేసిన ఆది విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. బాలికలు ప్రతి కార్యక్రమంలో ధైర్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ వెంకటేష్ మాట్లాడుతూ, అమ్మాయిలు అన్ని రంగాలల్లో రాణించాలని, ఇటీవల ప్రయోగించి విజయవంతమైన చంద్రయాన్ 3 లో ఆడవారి పాత్ర ఎంతో ఉందని తెలిపారు. సమాజంలో జరిగే అన్యాయాలను, దాడులకు గురైనప్పుడు ఆత్మహత్యలకు పాల్పడకూడదని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్కరూ చట్టాలను గురించి తెలుసుకొని ఉండాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పిల్లలకు. చిన్నతనం నుండే వారి ప్రతిభకు అద్దంపట్టేలా ఇలాంటి ఆసక్తి కరమైన కార్యక్రమాలను నిర్వహించడం చాలా అవసరమని, బాలిక సాధికారత దిశగా జిల్లాలో స్నేహిత కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ రోజును పురస్కరించుకుని ప్రతి ఆడపిల్ల ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చివరగా పోటీలో గెలుపొందిన పిల్లలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మార్కెటింగ్ అధికారి పద్మావతి, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు , సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న సేవలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి వాకాటి కరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం వారికి నాగిరెడ్డి మండపంలో స్వామివారి తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు.



## మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించిన కరీంనగర్ ఆర్.యం.

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఈ నెల18.02.2024 నుండి 25.02.2024 వరకు జరుగనున్న శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం మహా జాతరకు సంబంధించి డా. బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్, కరీంనగర్ లో ఏర్పాటు చేయనున్న జాతర పాయింట్ లో చేస్తున్న ఏర్పాట్లను కరీంనగర్ రీజనల్ మేనేజర్ ఎన్. సుచరిత పరిశీలించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి - మహిళలకు ఉచిత ప్రయాణ పథకము అమలు తరువాతజరుగుచున్న తొలి మేడారం జాతర కాబట్టి భక్తుల తాకిడి ఎక్కువగా వుండే అవకాశం వుంటుంది. కావున జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యము కలుగకుండా వారికి త్రాగు నీరు, ఇతర మౌళిక వసతుల కల్పనకు అధికారులకు తగు సూచనలు చేశారు. తరువాత కరీంనగర్ - 1,కరీంనగర్ - 2 డిపోలలో ఇతర డిపోల నుండి వచ్చే ఉద్యోగుల కొరకు ఏర్పాటు చేసిన వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమములో ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ ఎ. వెంకటేశ్వర్ రావు, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ), కరీంనగర్ ఎస్. భూపతిరెడ్డి, కె. సత్యనారాయణ, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( మెకానికల్ ), కరీంనగర్, ఎల్. మల్లేశం, డిపో మేనేజర్, కరీంనగర్ - 1 డిపో, వి. మల్లయ్య, డిపో మేనేజర్, కరీంనగర్ - 2 డిపో, పి. రజినీ కృష్ణ, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ మేనేజర్, కరీంనగర్ బస్ బస్టేషన్, సూపర్వైజర్లు వీరస్వామి, నజీర్ పాల్గొన్నారు. అనంతరం బస్ స్టేషను పరిశీలించి బస్ స్టేషన్లోని వాటర్ కూలర్ను పరిశీలించి రానున్నవేసవి కాలం దృష్ట్యా ప్రయాణీకులకు చల్లని నీరు ఎల్లవేళలా అందుబాటులో వుండేలా ఏర్పాటుచేయాలని బస్ స్టేషన్ మేనేజర్కు సూచించారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరిస్తా

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ**

**సూర్య జగిత్యాల**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించడానికి తానే భాధ్యత తీసుకుంటానని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ల కు హామీ ఇచ్చారు. బుధవారం జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల వ్యవస్థ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి మీ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కారం చేసే విధంగా పాటుపడుతానని చెప్పారు. గ్రామాల్లో వ్యవసాయ, కూలీలకు ఉపాధి కల్పించడం కోసం ఆనాడు కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం సోనియాగాంధీ నాయకత్వంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రూపొందించిందని పేర్కొన్నారు. దీంతో గ్రామాల్లోకూలీలకు ఉపాధి లభిస్తుందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వారి డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకుంటుందని జీవన్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ల కు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం అధ్యక్షుడు గడ్డం రమేష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు గౌడికర్ శ్రీనివాస్, సదానందం, మామిడాల మల్లేశం, పడిగల లక్ష్మణ్ ,కోలపాక రాజు, గోనెపల్లి మహేష్ ,రాచర్ల రమేష్, మేడిపల్లి గంగాధర్, జిల్లాలోని అన్ని మండలాల ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యతనివ్వాలి.....

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పటిష్ట కార్యాచరణతో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ను విజయవంతం చేయాలని, పారిశుధ్య డ్రైవ్ ద్వారా గ్రామాల్లో స్పష్టమైన మార్పు కనిపించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. బుధవారం పాలకుర్తి మండలం బసంత్ నగర్ గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు గ్రామ పంచాయతీలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ను నిర్వహిస్తున్నా మని అన్నారు. గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు బాధ్యత తీసుకున్న తర్వాత నిర్వహిస్తున్న మొదటి ప్రత్యేక డ్రైవ్ సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. గ్రామ పంచాయతీ విధులలో పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, డ్రైవ్ సందర్భంగా గ్రామంలో ఉన్న



త్రాగునీటి పైప్ లైన్, కుళాయి లీకేజీలను అరికట్టాలని, త్రాగునీరు సరఫరా ఇబ్బంది ఉన్న ఇండ్లు, వార్డులను గుర్తించి గ్రామీణ నీటి సరఫరా అధికారుల సమన్వయంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త వహించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన పనులు గుర్తించి, రాబోయే వారం రోజుల్లో పట్టిష్ట కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. గ్రామంలో ఉన్న గుంతలను పూడ్చి వేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, మురికి కాలువలను శుభ్రం చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న నీటిని తొలగించి పూడ్చి వేయాలని, దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ నీటి నిల్వ ప్రాంతాల్లో విసరడం, యాంటి లార్వా చల్లడం , ఫాగింగ్ వంటి నియంత్రణ చర్యలు చేపట్టాలనీ తెలిపారు. ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేసి మద్యం, మాదక ద్రవ్యాలు, గుట్కా మొదలైన వాటి వినియోగానికి వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం కల్పించాలని అన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం విజయవంతం చేయడం కోసం స్వయం సహాయక బృంద సభ్యులను, యువతను చురుగ్గా పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులను ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమానికి ఆహ్వానించి వారు పాల్గొనే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అవిశ్వాసం పట్ల నెలకొన్న అనిశ్చితి..!

**- ఎమ్మెల్యే జోక్యంతో వీగిపోనున్న అవిశ్వాసం..?- కుదిరిన బేరసారాల?.. లేక పార్టీ కట్టుబాట.**

**సూర్య,రాయికల్**

రాయికల్ మున్సిపల్ లో చైర్మన్,వైస్ చైర్మన్ లపై సొంత పార్టీ నాయకులే అవిశ్వాసాన్ని ప్రవేశపెడుతూ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కాగ రోజుకో మలుపు తిరుగుతూ మున్సిపల్ అవిశ్వాసం పట్ల అనుచ్చితి నెలకొన్నది. నూతనంగా ఏర్పడిన రాయికల్ మున్సిపల్ లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అత్యధిక కౌన్సిల్ సీట్లు సాధించి చైర్మన్,వైస్ చైర్మన్ పదవులు దక్కించుకున్నా, టిఆర్ఎస్ నాయకులు మధ్య నెలకొన్న సమన్వయ లోపం,ఆధిపత్య పోరు రోజుకో మలుపు తిరుగుతూ చైర్మన్,వైస్ చైర్మన్ పట్ల అవిశ్వాసానికి దారితీసింది. రాయికల్ మున్సిపల్ లో 12 మంది కౌన్సిల్ సభ్యులు ఉండగా, అధికార బిఆర్ఎస్ నుండి 10 మంది, కాంగ్రెస్,బిజెపి ల నుండి ఒక్కొక్కరు సభ్యులు ఉన్నారు. కాగా అధికార పార్టీకి చెందిన ఎనిమిది మంది కౌన్సిల్ సభ్యులు జనవరి 30న చైర్మన్,వైస్ చైర్మన్ పై అవిశ్వాసం తీర్మానం పెట్టాలని కోరుతూ జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషకు వినతిపత్రం అందజేయగా,దీంతో జిల్లా కలెక్టర్ ఈనెల 16న అవిశ్వాస పై సమావేశం నిర్వహించనున్నట్లు కౌన్సిల్ సభ్యులకు నోటీసులు జారీ చేశారు. దీంతో గత వారం రోజుల నుండి



అవిశ్వాసం పెట్టాలని వినతిపత్రం అందజేసిన కౌన్సిల్ సభ్యులు ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని ఫోన్ స్విచ్ ఆఫ్ చేశారు. కానీ ఇట్టి శిబిరం నుండి ఒక్కొక్కరుగా జారుకుంటూ అవిశ్వాసానికి వ్యతిరేకంగా,సొంతంగా బేరసారాలు కుదుర్చుకుని ప్రస్తుత పాలకవర్గానికి మద్దతు ప్రకటిస్తున్నట్లు మండలంలో పుకార్లు షికారు చేస్తున్నాయి. మొదట ప్రస్తుత చైర్మన్ మోర హనుమాన్లు,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి పై అవిశ్వాసానికి తెరలేపుతూ,చైర్మన్,వైస్ చైర్మన్ గా మ్యాకల కాంతారావు,తురగా శ్రీధర్ రెడ్డి పగ్గాలు చేపట్టేందుకు పావులు కదిపినప్పటికీ శిబిరం నుండి ఒక్కొక్క కౌన్సిలర్ జారిపోవడంతో అవిశ్వాసం గట్టెక్కి పరిస్థితి లేకపోవడంతో, అవిశ్వాసం వీగిపోయి ప్రస్తుత చైర్మన్,వైస్ చైర్మన్ లకే మద్దతు తెలుపనున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చొరవతో అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులను సమన్వయపరిచి,ప్రతిపక్షాలకు చోటు ఇవ్వకుండా పూర్తిస్థాయి లో మున్సిపల్ పాలకవర్గం కొనసాగేలా,ప్రస్తుత పాలకవర్గాన్నే కొనసాగించేలా కౌన్సిల్ సభ్యులను కోరినట్లు సమాచారం. అవిశ్వాస మద్దతు దారులతో మరియు ప్రస్తుత పాలకవర్గ చైర్మన్,వైస్ చైర్మన్ ల తో వేరువేరుగా ఎమ్మెల్యే భేటీ అయి ఇరు వర్గాలను సమన్వయపరిచి రాయికల్ అభివృద్ధిలో పాలుపంచుకొని,పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఎమ్మెల్యే తెలపడంతో రాయికల్ మున్సిపల్ అవిశ్వాసం వీగిపోనున్నట్లు సమాచారం. ఏది ఏమైనా ఒకపక్క అధికార పార్టీ నాయకులే సొంత పార్టీ నాయకులపై అవిశ్వాసాన్ని ఎక్కుపెట్టి, మరోపక్క అవిశ్వాసం వీగిపోయేలా విరమించుకోవడం పట్ల అధికార బిఆర్ఎస్ పార్టీ కౌన్సిల్ సభ్యులు ప్రజల్లో అప్రతిష్ట మూట కట్టుకుంటున్నారని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. మున్సిపల్ లో రగిలిన అసంతృప్తి జ్వాల రానున్న ఎన్నికల్లో ఏ విధంగా రగులుతుందో వేచి చూడాల్సిన ఆవశ్యకత నెలకొంది.

# 4 లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులను యజమానులకు బానిసలుగా చేస్తుంది

## -16వ తేదీన దేశ వ్యాప్త సమ్మె విజయవంతం చేయాలి -సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

**సూర్య, సెంటినరీ కాలనీ**

కేంద్రంలోని బీజేపీ 4 లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే వ్యవస్థను ఏర్పాటు చేయనున్నదని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అన్నారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆర్జీ-3 బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సెంటినరీ కాలనీ లోని కమ్యూనిటీ హాల్ లో ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ తరగతులకు ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ హాజరై మాట్లాడారు. మన పూర్వీకులు పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను, నాలుగు భాగాలుగా చేసి కోడ్స్ ను రూపొందించారని, ఇవి పార్లమెంట్ లో ఆమోదింప చేసుకున్నారని, ఈ కోడ్స్ అమల్లోకి వస్తే 8 గంటల పని విధానం 12 గంటలు కాబోతుందని, సమ్మె హక్కు నిర్వీర్యం అవుతుందని, బోనస్, గ్రాట్యుటీ, సీఎంపిఎఫ్, విద్య, వైద్యం,సేఫ్టీ తదితర సౌకర్యాల నుండి యాజమాన్యాలు, ప్రభుత్వం తప్పించుకుంటాయని



అన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో 51 శాతం ఓట్లు వచ్చిన సంఘాన్ని గుర్తింపు సంఘం గా గుర్తిస్తారని, 51 శాతం ఏ యూనియన్ కు రాకపోతే అసలు గుర్తింపు సంఘం అనేది ఉండదని, అప్పుడు కార్మికుల తరఫున మాట్లాడే ప్రతినిధులు లేకుండా యాజమాన్యాలు, ప్రభుత్వం తమ ఇష్టం రీతిగా వ్యవహరిస్తూ, కార్మికులపై భారాలు మోపుతారని అన్నారు. లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే మళ్లీ 100 సంవత్సరాల వెనుక ఉన్న దుర్మార్గపు వ్యవస్థకు కార్మికవర్గం నెట్టబడుతుందని అన్నారు, ప్రభుత్వ రంగ సంస్థలని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి రిజర్వేషన్లను నిర్వీర్యం చేస్తూ,దేశ ప్రజలకు ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా వస్తున్న ఆదాయంతో ఇస్తున్న సబ్సిడీ, సంక్షేమాలను తొలగింపు చేస్తున్నారని అన్నారు. అందుకే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రతిఘటన గా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మొత్తం సింగరేణి కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా తరగతుల్లో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు విజయ్ కుమార్ రెడ్డి, డి.కొమురయ్య, బ్రాంచ్ నాయకులు కె.వేణుగోపాల్, ఏం.వెంకటేశ్వర్లు, ఈ.కుమార్, ఎండి.హామేద్ పాషా,జి.గోపాల్, ఏం. ప్రభాకర్, డి. రవికుమార్, కె.రాజేష్, ఐ.శ్రీనివాస్, ఏం.బాలరాజ్, తిరుపతి, హబీబ్ పాషా,విజయేందర్ రెడ్డి, ఎన్.రమణారెడ్డి, ఎన్. రాజయ్య,ఆర్. శ్రీనివాస్, బి.రాయమల్లు, దుర్గాప్రసాద్, జగదీష్,సూర్యప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రమాబాయ్ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద రమాబాయ్ 128వ జయంతి వేడుకలను బుధవారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి, అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... రమాబాయ్ జీవితం స్ఫూర్తి దాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అంబటి కనకయ్య, జిల్లా నాయకులు దాసరి రామస్వామి, నాయకులు భూపెల్లి మల్లేష్, దాసరి రాంచంద్రం, గిల్లి లింగయ్య, చిప్పకుర్తి సత్యనారాయణ, కొంతం శ్రీనివాస్, రాణావేన లక్ష్మీనారాయణ, జంగపెల్లి లక్ష్మణ్, చిప్పకుర్తి శ్రీనివాస్, ఇనగంటి మురళి మనోహర్ రావు, చంద్రయ్య, రమేష్, పోచం, సాగి శ్రీనివాస్ రావు, రాజిరెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రైలు ప్రమాదంలో రైల్వే ఎంప్లాయ్ మృతి

**సూర్య జమ్మికుంట**

రైల్వే శాఖలో ట్రాక్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న మోడం పరమేష్ అనే 55 సంవత్సరాల వ్యక్తి జమ్మికుంట రైల్వే స్టేషన్ బిజిగిరి రైల్వే స్టేషన్ ల మధ్య రైలు ప్రమాదంలో మృతి చెందాడు మృతుడిది స్వగ్రామం కాజీపేట కాగా ప్రస్తుతం విధులు నిర్వహిస్తూ జమ్మికుంటలోని రైల్వే క్వార్టర్స్ లో నివాసం ఉంటున్నాడు ప్రమాద సంఘటన ఎలా జరిగింది అనేది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది ఈ విషయమై రైల్వే పోలీసులను వివరణ కోరగా సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించిన అనంతరం సంబంధించిన వివరాల ను వెల్లడిస్తామని తెలిపారు

# ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాల్వశ్రీరాంపూర్ మండల స్థాయిలో వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. పెద్దపల్లి జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశం మేరకు కాల్వశ్రీరాంపూర్ ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన వివిధ రకాల ప్రతిభాపాటవ పోటీల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల పిల్లలు అత్యంత ప్రతిభ కనబరిచారు. మండల స్థాయి చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలో పెగడపల్లి హైస్కూల్ కు చెందిన విద్యార్థినిలు కె. స్టెల్లా, పి. రశ్మిత ప్రథమ స్థానం, పాటల పోటీలో ప్రాథమికోన్నత పాఠశాల మడిపల్లి కాలనీకి చెందిన ఎస్. వైష్ణవి, కవితల పోటీలో జడ్పీ హైస్కూల్ మంగపేటకు చెందిన ఎస్. వైష్ణవిలు అత్యంత ప్రతిభ కనబరిచి, ప్రథమ స్థానంలో నిలిచారు. మండల స్థాయిలో ఎంపిక కాబడిన ఈ నలుగురు విద్యార్థినులు ఈనెల 12వ తేదీన జిల్లాస్థాయిలో జరిగే పోటీలకు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి సిరిమల్ల మహేష్ లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సంబంధిత సబ్జెక్టు టీచర్ల సహకారంతో మెరికల్లాంటి విద్యార్థినీ, విద్యార్థులను తయారు చేస్తున్నామన్నారు. పిల్లల్లోని అంతర్గత శక్తులను వెలికి తీసి, వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే ప్రక్రియ ప్రభుత్వ పాఠశాలల్లోనే కొనసాగుతోందని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి, ఉచిత సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను పొందాలని వారు కోరారు. నాలుగు అంశాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినులను ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య, ఎఎన్ఓ సిరిమల్లె మహేష్, కాల్వశ్రీరాంపూర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నరెడ్ల సునీత, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పలువురు, అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బిజెపి

## - రంగాపూర్ లో పర్యటించిన బండి సంజయ్

**సూర్య హుజురాబాద్ రూరల్.44**



కాంగ్రెస్, టిఆర్ఎస్ ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ప్రజల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న పార్టీ బిజెపి అని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు బుధవారం ఆయన హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు రాత్రి ఆయన పల్లె నిద్రలో భాగంగా దళితుల కాలనీలో భోజనం చేసి సామాన్య కార్యకర్త ఇంట్లో బస చేశారు ఉదయం కేంద్ర ప్రభుత్వం పథకాల ద్వారా లబ్ధి పొందిన పలువురి వద్దకు వెళ్లి వారితో మాట్లాడారు గ్రామంలో ఉన్న చేనేత సంఘం వద్దకు వెళ్లి చేనేత కార్మికుల పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు పాల డైరీ వద్దకు వెళ్లి డైరీ తో ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ఆయన వివరించారు ఈ సందర్భంగా బండి సంజయ్ తో పలువురితో సెల్ఫీ దిగారు మహిళలతో పలువురు లబ్ధిదారులతో ఆయన ముచ్చటించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కరుణాకర్ రాముల కుమార్ గంగిశెట్టి రాజు ప్రభాకర్ శశిధర్ విజయ్ శ్రీనివాస్ దేవేందర్ రావు తూర్పాటి రాజు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో అద్దె భవనంలో కొనసాగుతున్న గ్రంథాలయాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంకు వస్తున్న పాఠకుల సంఖ్యను తెలుసుకొని పాత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న నూతన భవనంలోకి మార్చాలని సిబ్బందిని ఆదేశించి నూతన భవనాన్ని పరిశీలించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగాలనీ అదనపు కలెక్టర్ అన్నారు. వీణవంక మండలంలోని 26 గ్రామాల్లో నాటి నుండి ప్రారంభమైన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో వైకుంఠ ధామం, పల్లె ప్రకృతి వనాలు, సెగ్రిగేషన్ షెడ్ లతో రోడ్ల పై పిచ్చి మొక్కలు తొలగించడం, గుంతలు పూడ్చడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె. శ్రీనివాస్, తహశీల్దార్ తిరుమల రావు, డిప్యూటీ తహశీల్దార్ నిజామొద్దిన్, ఎంపీఓ ప్రభాకర్, వ్యవసాయ అధికారి గణేష్ తో పాటు ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

# పోషకాహార లోపాన్ని తగ్గి%శీ%చే ముఖ్య ఉద్దేశ్యం సిరి పోషణ

**సూర్య ముస్తాబాద్**



రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ పోషకాహార లోపాన్ని అధికమించేందుకు జిల్లాలో ప్రయోగాత్మకంగా%శీ%గా చేపట్టిన సిరి పోషణలో భాగంగా బుధవారము రోజున ముస్తాబాద్ మండలము పోతుగల్ గ్రామములో ఆరు సంవత్సరాల లోపు విద్యార్థులు, బాలింతలు,గర్భిణీలకు ఫిబ్రవరి మాసంలో వారానికి ఒక సారి రాగి లడ్డులు,రాగి జావ,మొలకెత్తిన,విత్తనాలు,మల్టీ మిల్లెట్,లడ్డు,పంపిణీ చేపట్టేందుకు ఉద్దేశించిన సిరి పోషణ పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమాన్ని కలెక్టర్ అనురాగ్ జయంతి తో కలిసి వాకాటి కరుణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో తెలంగాణ దేశ%శీ% ములోనే మొదటి స్థానంలో ఉన్నప్పటికీ పోషకాహార లోపంతో మహిళలు,పిల్లలు బాధపడుతున్నారని చెప్పారు.రాష్ట్రములో 40 శాతము మహిళలు ఎనిమియాతో బాధపడుతున్నారని,30శాతము పిల్లలు వయసుకు తగిన బరువు ఎత్తు లేదని,అన్నారు.ఇంకా జిల్లాలో మెరుగైన వైద్యం అందిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు.

# పారిశుద్ధ్యం పై గ్రామాల్లో యువతకు అవగాహన

**సూర్య- కోరుట్ల**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం బుధవారం మండలంలోని అన్ని గ్రామాలలో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి,మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజా ప్రతినిధులు, అంగన్ వాడి టీచర్ లు, %ూూ% లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, యువకులతో కలిసి పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు.గ్రామాలలోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి గ్రామాల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో కలిసి గ్రామంలో అనేక ప్రాంతాలను సందర్శించారు. ప్రత్యక్షంగా ప్రజలతో కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య శిబిరం ప్రారంభం

**సూర్య- కోరుట్ల**



లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల , కోరుట్ల కోటి నవ దుర్గ వారి ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని టీచర్స్ క్లబ్ భవనంలో ఆక్యు ప్రెజర మాగ్నెటిక్, 100 రకాల కు సంబంధించిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఇట్టి శిబిరంలో క్లబ్ సీనియర్ నాయకులు గంద్ర దిలీప్ రావ్, వనపర్తి చంద్రమోహన్, అల్లాడి ప్రవీణ్, ఆడెపు మధు, జోన్ చైర్మన్ అల్లాడి శోభ,గుంటుక మహేష్, నల్ల గంగాధర్, పొలస రవీందర్, ఏలిశెట్టి భూమరెడ్డి, మంచాల జగన్ , పడాల నారాయణ గౌడ్, ఆడేపు కమల మరియు డాక్టర్స్ బృందం పాల్గొన్నారు.

# ట్రస్మా జిల్లా కార్యావర్గానికి ఘన సన్మానం

**3సూర్య -కోరుట్ల**



పట్టణంలోనిలిటిల్ ఫ్లవర్ స్కూల్లో నూతనంగా ఎన్నికైన ట్రస్మా జగిత్యాల జిల్లా కార్యవర్గాన్ని కోరుట్ల పట్టణ ట్రస్మా సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు బండి మహాదేవ్, బ్రహ్మన్న గారి శంకర్ శర్మ, ఎం. ఏ. భారీ,ఆకుల రాజేష్, నగునూరి గంగాధర్, కుందారపు మహేందర్, రమేష్ లు మాట్లాడుతూ మా మీద నమ్మకం తో జిల్లా సంఘ భాధ్యతలను అప్పజెప్పినందుకు మా భాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ ఏ పాఠశాలకు సమస్య ఏర్పడిన ఆ సమస్య తీర్చడంలో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల పట్టణ ట్రస్మా నాయకులు తుమ్మనా పల్లి సత్యనారాయణ, చౌకి రమేష్, కూడేల్ రాజేంద్ర ప్రసాద్, సిద్దార్థ, బాలాజీ దామోదర్, దీపక్, నాగభూషణం, శ్రీధర్, సతీష్, జావ నరేష్,రాజమల్లయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయుడుని సన్మానించిన భవన కార్మిక సంఘం నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉత్తమ విలేకరి అవార్డు అందుకున్న సీనియర్ పాత్రికేయుడు జబ్బర్ ఖాన్ ను భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి బుధవారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపి పూలమాల, శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. గత 30 సంవత్సరాలు పత్రిక రంగ ప్రయాణంలో విశిష్ట సేవలందించి నిజాన్ని నిర్భయంగా తన కలం తో గళం వినిపించిన సీనియర్ పాత్రికేయులు జబ్బర్ ఖాన్ అని ,రాష్ట్ర స్థాయి ఉత్తమ విలేకరి అవార్డు అందుకోవడం గర్వకారణమని, ఇంకా ఇలాంటి అవార్డులు ఎన్నో వరించాలని స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎస్కే షరీఫ్, జిల్లా నాయకులు బైరి శంకర్, వెంగళ రాములు, పాల్గొన్నారు.

# వరికి మొగి పురుగు దెబ్బ

## - వాతావరణంలోని మార్పులతోనే.. మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష

**సూర్య జూలపల్లి**

నారుదశలో వాతావరణంలోని మార్పులు, చలి మూలంగానే వరి పంటలో మొగి పురుగు బెడద వచ్చినట్టు మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష పేర్కొన్నారు. ఈ పురుగు కాండాన్ని తొలచడంతో పంట ఎదుగుదల లేకుండా గింజలకు బదులు తాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని. సాధారణంగా వరి గొలుసు కట్టే సమయంలో మొగి పురుగు సోకడాన్ని చాలా సీజన్లలో చూసినా ఈసారి నారు దశలో ఇది ఆశించడం మొదటిసారి చూసామని తెలిపారు. బుధవారం పెద్దాపూర్ శివారులోని పొలాలను క్షేత్ర సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పొలంలో ఎక్కువగా మొగి



పురుగు ఎక్కువగా ఆశిస్తుందని పిలక దశలో ఆశిస్తే తెల్లకంకులు బయటకు వస్తాయని, ఆలస్యంగా వరి నాటడం, సూర్యరశ్మి 7 గంటల కంటే ఎక్కువగా ఉండటం, రాత్రిపూట ఉష్ణోగ్రత తగ్గటం, నత్రజని ఎరువులు ఎక్కువగా వాడటం వలన మొక్క కాండం బలహీనంగా మారి ఈ మొగి పురుగు ఎక్కువగా ఆశిస్తుందని పేర్కొన్నారు.నివారణ చర్యలుగా వరి నాటిన 10-15 రోజుల వ్యవధిలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 4 కిలోలు లేదా బరోజ్ గుళికలు 3 కిలోలు లేదా ఫ్లూ బెండ్మైన్ గుళికలు 5 కిలోలు లేదా పిప్రోనిల్ గుళికలు ఎకరానికి 10 కిలోల ఇసుకలో కలిపి చల్లుకోవాలని సూచించారు, అంకురం దశలో మరియు చిరు పొట్ట దశలో కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పీ లేదా క్లోరాంత్రా నిలిప్రోల్18 % క పిచికారి చేయాలని సూచించారు.ఉల్లికోడు నివారణకు కార్బొఫ్యూర్డాన్ గుళికలు చల్లుకోవాలని, వరి లో కనిపించే జింకు లోప నివారణకు 2.5 గ్రాముల జింకు సల్ఫేట్ ను 1 లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఆమె వెంట ఏఈఓ శ్రీవాణి, రైతులు పాల్గొన్నారు.

## క్లైమేట్ ఫ్రూటీ ప్రాజెక్టు ను సందర్శించిన ఇంచార్జ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్

**సూర్య మంథని**



నాబార్డ్ వారి సౌజన్యంతో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లాలోని మంథని మండలంలోని ఆరింద గ్రామంలో అమలు చేస్తున్న క్లైమేట్ ఫ్రూటీ ప్రాజెక్టును కరీంనగర్ క్లస్టర్ ఆఫీస్ ఇంచార్జ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎస్ జయప్రకాష్ మానిటరింగ్ విజిట్ చేశారు.ఈ క్రమంలో గత మూడు సంవత్సరాల నుంచి నాబార్డ్ ద్వారా జరుగుతూన్న కార్యక్రమాలు ఫారం ఫండ్స్ పందిరి కూరగాయల సాగు మల్చింగ్ డ్రిప్పు స్పిన్కర్స్, సేంద్రీయ వ్యవసాయం జీరో బడ్జెట్ నేచురల్ ఫామింగ్ వీటితోపాటు పంట మార్పిడి విధానాలు, రైతుల యొక్క ఆదాయం రెట్టింపు జరిగిన విధానాల గురించి వాతావరణ నిర్ధారణ పథకం లబ్ధిదారులను ఫీల్డ్ విసిట్ ద్వారా తెలుసుకోవడం జరిగింది.అలాగే రైతులు కూరగాయలు ఉమ్మడిగా అమ్ముకోవడానికి సేంద్రియ వ్యవసాయంలో పండించిన ఉత్పత్తులను మార్కెటింగ్ బ్రాండింగ్ చేసుకోవడానికి కావలసిన సలహాలు సూచనలు కూడా నాబార్డ్ ఏజీ యం ఇవ్వడం జరిగింది.అలాగే గ్రామంలో అమలవుతున్న పనులను పర్యవేక్షించడం జరిగింది.పందిరి కూరగాయల సాగు, డ్రిప్పు మల్చింగ్ డెమో యూనిట్ ద్వారా మిర్చి సాగు చేస్తున్న రైతుల ఫీల్డ్ లను సందర్శించారు.ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ శ్రీనివాస్, వి డబ్ల్యూ సి కమిటీ సభ్యులు వీరితోపాటు పిఎఫ్ ఏ జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్, అగ్రికల్చర్ కోఆర్డినేటర్ టి శ్రావ్య వీరితోపాటు జనవికాస ప్రతినిధి మనిషా మొదలగు వారు పాల్గొన్నారు.

## విద్యార్థులచే ఫుడ్ ఫెస్టివల్

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల తక్షశిల ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో విద్యార్థులచే ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు.సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్ లో వెలసిన తక్షశిల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్వయంగా తయారు చేసిన వంటకాలను ప్రదర్శనగా ఏర్పాటు చేసి వచ్చిన ఆహుతులకు వండిన వంట తీరును వివరించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇంటిలోనే పౌష్టికరమైన ఆహారాన్ని తయారు చేసుకోవచ్చని అవగాహన కలిగించేందుకే ఈ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు,తక్షశిల ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. జంక్ ఫుడ్స్,స్ట్రీట్ వండర్స్ ఫుడ్స్ అవాయిడ్ చేసి ఇంటిలోనే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తయారు చేసుకోవాలని ఈ విషయాన్ని ప్రతి తల్లిదండ్రులకు తెలిసే విధంగా అవగాహన కోసం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించినట్లు వారు అన్నారు

## మహిళా సంఘాల అభ్యున్నతికిసిబ్బంది అంకితం అవ్వాలి

**సూర్య- కోరుట్ల**

మహిళా సంఘాల అభివృద్ధికి ఆర్థిక అభివృద్ధికోసం సిబ్బంది అంకితం కావాలని గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పల్లికొండ నరేష్ సూచించారు. బుధవారం పట్టణంలో నీ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఎక్కువ మొత్తంలో రుణాలు అందించి వారిసర్వతో మోక అభివృద్ధికి పాటుపడాలని సిబ్బందిని కోరారు. ఈ సందర్భంగా బాగా పనిచేసిన సిబ్బందికిశాలువాలతో సన్మానం చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ సుధీర్ , బాలే శివాజీ ఏపీఎం లు శంకర్,అశోక్, దాస్సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా రాజారాం పల్లి కూడలి

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి:వెల్గటూర్ ఉమ్మడి మండలం నుండి నూతన మండలం గా పురుడు పోసుకున్న ఎండపల్లి మండలంలోని రాజారాం పల్లి జాగిత్యాల కూడలి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. మండలంలోని చర్లపల్లి గ్రామం వద్ద గోదావరి నీటి తరలింపు పైప్ లైన్ పనులు జరుగుతుండడంతో నిత్యం భారీ వాహనాలు ఈ కూడలి గుండా వెళుతుండడంతో మూల మలుపుల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్ని రోజుల క్రితం శానబండ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ రాజారాం పల్లి జగిత్యాల కూడలిలో వద్ద భారీ వాహనం టైర్ కింద పడడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఎండపల్లి మండల కేంద్రం కావడం, రాజారాం పల్లి లో పెద్ద ఎత్తున వారసంత, అలాగే పశువుల సంత నిర్వహించడం, జిల్లా కేంద్రానికి వెళ్ళే కేంద్ర బిందువు కావడం, రాష్ట్ర రహదారికి అనుకోని ఉండడంతో నిత్యం రద్దీ ఉంటుంది. భారీ వాహనాలు కూడా ఇదే మార్గం గుండా వెళుతుండడం తో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రాజారాంపల్లి నిత్యం వర్తక వాణిజ్యం, పశువుల వారసంత తో దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో రాజరాంపల్లి కూడలిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. కోదాడ రాయపట్నం రాష్ట్ర రహదారిపై, పి ఎస్ ఆర్ సర్కిల్ నుండి ఎండపల్లి గ్రామ బైపాస్ మార్గం వరకు సెంట్రల్ లైటింగ్ తో డివైడర్లు , స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని దీనితో ప్రమాదాలు నియంత్రించవచ్చని స్థానికులు కోరారు .పాలకులు ఆ దిశగా ప్రయత్నాలు చేయాలనీ అన్నారు.

**జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో...**

## మూడపల్లిలో శుద్ధ జల కేంద్రం ఏర్పాటు...

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శుద్ధ జల కేంద్రాన్ని బుధవారం కళాశాల సిబ్బందితో కలిసి మాజీ సర్పంచ్ చిలుక అంజిబాబు ప్రారంభించారు. గ్రామస్తుల కోరిక మేరకు ఇదే గ్రామానికి చెందిన జువ్వాడి ఆనందరావు స్మరకర్తం ఆనందరావు తనయుడు జ్యోతిష్మతి కళాశాల అధినేత జువ్వాడి సాగర్ రావు 8 లక్షల రూపాయలతో వాటర్ ప్లాంట్, ప్లాంటు ఏర్పాటు కోసం గదినిర్మానాన్ని ఏర్పాటు చేశారు. ఎస్సీ కాలనీ ప్రజల కోరిక మేరకు సాగర్ రావు శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు, గతంలో సాగర్ రావు గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు, అలాగే పాఠశాలలో పర్నిచర్, విద్యార్థులకు పుస్తకాలు, వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఐదు లక్షల విరాళం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించారు. వేసవిలో చల్లని నీటిని అందించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేయగా సాగర్ రావు స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంటి బాబురావు, చంటి దాసు నాయకులు సిరిగిరి కాంతారావు, గడ్డం బాపురెడ్డి, బొప్ప వెంకన్న,సిరిగిరి సుధాకర్, నీరటి అంజయ్య, కొమ్ము శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బండపల్లి అంగన్వాడి కేంద్రంలో రాగి లడ్డూల పంపిణీ

**చందుర్తి**

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో రాగి లడ్డులను గ్రామ ప్రత్యేక అధికారి,తహసిల్దార్ శ్రీనివాస్ గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు బుధవారం పంపిణీ చేశారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాగి లడ్డుల పంపిణీ కార్యక్రమాన్ని అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తుంది, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు,అంగన్వాడి ఉపాధ్యాయులు బుర్ర రేణుక, న్యాత పద్మ, గసి కంటి రేణుక, ఏఎన్ఎం వజ్ర వజ్ర ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో పోటీ తత్వం పెరుగుతుంది

**సూర్య, రాయికల్**



క్రీడలతో శారీరక దారుఢ్యం తో పాటు మేధాసంపత్తి పోటీతత్వం పెరుగుతుందని కరీంనగర్ పట్టభద్రుడు ఎమ్మెల్సీ మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి అన్నారు.రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం శుభ పరిణామం అని,క్రీడల్లో గెలుపోటములు సహజమని,క్రీడలను ఒక పోటీ తత్వంగా తీసుకోలే తప్ప,విద్వేషాలకు పోకూడదని,మంచి స్నేహ సంబంధాన్ని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. అనంతరం టాస్ వేసి బ్యాట్ పట్టి క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు రవీందర్ రావు మహేందర్ గౌడ్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వరరావు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపరితల గనులలో పూర్తిస్థాయిలో యంత్రాలను వినియోగించుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో ఉపరితల గనులలో పూర్తిస్థాయిలో యంత్రాలను వినియోగించి, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని ఉపరితల గనుల జనరల్ మేనేజర్ .డి.వి.ఎస్. సూర్యనారాయణ రాజు అన్నారు. బుధవారం ఆయన ఆర్జీ-3 ఏరియాలోని జి.ఎం కార్యాలయం నందు ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు తో పాటు సంబంధిత అధికారులతో ఉపరితల గనులలో యంత్రాల వినియోగం, వాటికి కావలసిన విడిభాగాలు వచ్చే ఆర్థిక (2024-25) సంవత్సరానికి కావలసిన యంత్రాలు, కావలసిన పరికరాలు, విడిభాగాలు మొదలగు విషయాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపరితల గనులలో యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి కావలసిన ప్రణాళికలను, చర్యలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పాలపర్తి ఎలీషా, ప్రాజెక్ట్ అధికారి నలజాల రాధాకృష్ణ,ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి, ఐఈడీ డీజీఎం కాళెపు చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆర్. శ్రీనివాస్, ఎం.నాగరాజు పాల్గొన్నారు.

## రమాబాయి జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



తన జీవితాన్ని అంబేద్కర్ చదువుల కోసం త్యాగం చేసిన మాత రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి వేడుకలు అంబేద్కర్ చౌరస్తా హుజురాబాద్ లో బుధవారం ఘనంగా జరిగాయి. అంబేద్కర్ సతీమణి రమాబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాదిగ మేధావుల ఫోరం గౌరవ అధ్యక్షులు వేల్పుల రత్నం, అధ్యక్షులు ఆడెపు సురేందర్, ప్రధాన కార్యదర్శి రొంటాల సుమన్, అంబేద్కర్ జయంతి కమిటీ చైర్మన్ ఎర్ర శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సొల్లు బాబు, బొరగాల సారయ్య, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, ఎర్ర మొగిలి, ఉప్పు శ్రీనివాస్, వేల్పుల ప్రభాకర్, భువన చంద్ర, రామ్ రాజేశ్వర్, సంపత్, మిడిదొడ్డి శ్రీనివాస్, కండె తిరుపతి, దాట్ల ప్రభాకర్, అచ్యుత్ లు పాల్గొన్నారు.

## కబర్ధార్ బానిస సుమన్ వెంటనే క్షమాపణ చెప్పాలి

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూమాల నర్సయ్య**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రం లో బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూమాల నర్సయ్య సూర్య పత్రిక తో మాట్లాడుతూ చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు.తెలంగాణ రాష్ట్ర%శీ% లో ప్రజలు ఒక పక్క బీఆర్ఎస్ పార్టీ నీ బొంద పెట్టిన కూడా వారిలో మార్పు మాత్రం రాలేదు అని అన్నారు. చెన్నూరు నియోజక వర్గం లో బాల్క సుమన్ ను అక్కడి ప్రజలు తుక్కు తుక్కు గా ఓడించారు. అని చెప్పారు. ప్రజల ఆశీర్వాదం తోటి ముఖ్యమంత్రి గా భాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి పై స్థాయి కి మించి మాట్లాడటం తగదు చెప్పారు. నువ్వు బాల్క సుమన్ కాదు బానిస సుమన్ వు అని అన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నీ విమర్శించే స్థాయి నీది కాదు అని గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. మరొకసారి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు అని అన్నారు. తెలంగాణ ప్రజలకు బానిస సంకెళ్లు పోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ఏర్పడింది అని చెప్పారు. ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం అని చెప్పారు.

# కోల్ ఇండియా డైరెక్టర్ కి జస్వంత్ సింగ్ గిల్ మెమోరియల్ అవార్డు

**సూర్య, సెంటినరీ కాలనీ 09 :**
కోల్ ఇండియా టెక్నికల్ డైరెక్టర్ బి.వీరారెడ్డి కి జస్వంత్ సింగ్ గిల్ మెమోరియల్ అవార్డు ను ఐఐటి (ఐఎస్ఏం), ధన్‌బాద్ వారు అందచేశారు. జార?ండ్‌లోని ధన్‌బాద్‌లోని ఐఐటి (ఐఎస్ఏం)సంస్థ క్యాంపస్‌లో జరిగిన వార్షిక పూర్వ విద్యార్థుల కలయిక "బసంత్" సందర్భంగా గనుల భద్రతలో అత్యుత్తమ ప్రతిష్టాత్మకమైన "జస్వంత్ సింగ్ గిల్ మెమోరియల్ అవార్డు"ను అందచేశారు. మైనింగ్ లో అత్యున్నత ప్రాధాన్యత కలిగిన లాంగ్ వాల్ ప్యానెల్ లో బి.వీరారెడ్డి స్టడీ చేశారు. బి.వీరా రెడ్డి సింగరేణి సంస్థలో సుదీర్ఘంగా పని చేసి, డైరెక్టర్ స్థాయిలో పని చేసి, ప్రస్తుతం కోల్ ఇండియా లో టెక్నికల్ డైరెక్టర్ గా ఆయన పనిచేస్తున్నారు. ప్లానింగ్, ప్రొక్యూర్‌మెంట్, కార్యకలాపాలు మరియు గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుల స్థాపనతో సహా బొగ్గు గనుల రంగంలో బి.వీరారెడ్డి కి 36 సంవత్సరాలకు పైగా గొప్ప అనుభవం ఉంది. మైనింగ్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ (బిటెక్) మరియు



ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైన్స్ నుండి ప్రత్యేకించి మైన్ ప్లానింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ (ఎంటెక్) పొందాడు. అదే విధంగా మైనింగ్ లో అత్యున్నత ప్రాధాన్యత కలిగిన లాంగ్ వాల్ ప్యానెల్ లో ఆయన స్టడీ చేశారు. దీనికి గుర్తింపుగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్)ధన్ బాద్ వారు పిహెచ్ డి పూర్తి చేసుకున్నందుకు డాక్టర్ బిరుదును కూడా ఇది వరకే ప్రధానం చేశారు.

## పార్లమెంట్ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

**సూర్య, హుజురాబాద్**



దళిత సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే ప్రస్తుత పార్లమెంట్ ముగింపు సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి నాయకులు కోరారు. బుధవారం వారు మాట్లాడుతూ ప్రధాని హామీ మేరకు వర్గీకరణ పై కమిటీ ని ఏర్పర్చి చేతులు దులుపుకున్నారని, కమిటీ కార్యాచరణ, విధి విధానాలు ఇప్పటికి తెలియవని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలు ముగిసేలోపు వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని, ఎస్సీ వర్గీకరణలో ఉపకులాలన్నిటిని " ఏ " వర్గంలో చేర్చి సామాజిక న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సిరిపాటి వేణు, కార్యదర్శి గడ్డం సమ్మయ్య, అధ్యక్షులు తూర్పాటి లింగయ్య, జమ్మికుంట అధ్యక్షులు పుట్టాల మల్లేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ లో జరిగిన పనుల నివేదిక కోరుతూ కమిషనర్ కు వినతి.

**సూర్య, రాయికల్**



రాయికల్ మున్సిపల్ లో గత రెండు ఏళ్లలో జరిగిన పనుల వివరాలతో పాటు ఖర్చు చేసిన నిధుల వివరాలను ఇవ్వాలని కోరుతూ బిజెపి ఫ్లోర్ లీడర్ కల్లెడ సునీత ఆధ్వర్యంలోని బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు.మున్సిపల్ లో గత 2021 నుండి 2022 వరకు మున్సిపల్ చెత్త సేకరణ, వాహనాలకు ఖర్చు చేసిన డీజిల్ మరియు పెట్రోల్ బిల్లుల వివరాలు,అలాగే పట్టణ ప్రగతి హరితహారం నిధుల యొక్క వివరాలు,చేసిన ఖర్చు,చెల్లించిన బిల్లులు మరియు టి యు ఎఫ్ ఐ డి సి నిధుల నుండి చెల్లించిన చెక్కుల వివరాలు అందజేయాలని కోరారు.అలాగే మున్సిపల్ పరిధిలోని మియ వాక్ నర్సరీలలో వేసిన బోర్ల వివరాలు,నీటి సంపుల వివరాలు వాటికి చెల్లించిన చెక్కుల వివరాలు 2021 నుండి 2022 డిసెంబర్ వరకు పూర్తి వివరాలు అందజేయాలని మున్సిపల్ కమిషనర్ కి రాతపూర్వక సమాచారాన్ని కోరడం జరిగిందని కౌన్సిలర్ సునీత తెలిపారు. రాయికల్ మున్సిపల్ పనుల పై విచారణ జరిపించాలని కోరినట్లు ఆమె పేర్కొన్నారు.గత 3-11-2022 నాడు కోరిన నీటికి ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడంపై అధికారులకు అలాగే కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా తెలపడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి,బిజెపి పట్టణ సీనియర్ నాయకులు కురుమ మల్లారెడ్డి,గంట సుధాకర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ను కలిసిన ధర్మారం గ్రామస్తులు

**- మాఘ అమావాస్య జాతరకు ఆహ్వానం**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామస్తులు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి మాఘ అమావాస్య జాతరకు ఆహ్వానించారు. గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి పురాతన ఆలయంలో ఈ నెల 9న జరిగే మాఘ అమావాస్య జాతరకు రావాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఈ సందర్భంగా జాతరలో అన్నదాన కార్యక్రమానికి తన వంతుగా 150 కిలోల రైస్ బ్యాగ్ లను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వెంగలి వెంకన్న, సీనియర్ నాయకుడు బాపురెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్ ఇప్ప రాములు, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఎల్లయ్య యాదవ్,నాయకులు వెలిశాల శ్రీనివాస్,అసరి అంజయ్య,జాప నాగయ్య, ఆసరి రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్, పన్నూర్, కల్వచెర్ల గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం (స్పెషల్ శానిటేషన్ డ్రైవ్) కార్యక్రమం పై ఆయా అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశ కార్యక్రమానికి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. దీనిలో భాగంగా గ్రామాల్లో వీధులు,మురికి కాలువలు,ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు అవగాహన కలిపించడం తో పాటు గ్రామంలో దోమల నివారణ చేపట్టి ,పారిశుధ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె అన్నారు. బుధవారం నుంచి 15వ తేదీ వరకు జరిగే, గ్రామ పంచాయతీలోని అధికారులతో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం లో పాల్గొని ఊరు పరిశుభ్రంగా ఉంచే విదంగా చూడాలని అన్నారు. ఈ కార్యాలయంలో ఎంపీడీఓ రమేష్, ఎంపీఓ కాటం భాస్కర్, ఎంపీటీసీలు కొట్టే సందీప్, చిందం రమేష్, స్పెషల్ ఆఫీసర్లు, గ్రామ కార్యదర్శులు, నాయకులు, గ్రామ పంచాయతీలోని అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే రాజమల్లు కు ఘన నివాళులు.

**సూర్య ఓదెల**

మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతికి సంతాప సూచకంగా, కొవ్వొత్తులతో ఘన నివాళులు అర్పించిన మాజీ ఏఎంసీ చైర్మన్ , కాంగ్రెస్ నాయకులు గుండేటి ఐలయ్య యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ,సీనియర్ నాయకులు రాజమల్లు బీసీ నాయకుడిగా గుర్తింపు పొందారని, 1994లో ఎమ్మెల్యేగా గెలిచి పేద ప్రజలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని రాజమల్లు ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తు, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందుల సదాశివ, అశోక్ పటేల్ సామ మోహన్ కుమార్, గాజుల శివశంకర్, కుమారస్వామి, కనకయ్య, చంద్రయ్య, మోహన్ రెడ్డి, రామ్ రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందని ద్రాక్షలా రైతుబంధు

**సూర్య, ఇల్లందకుంట**

వేసంగి పెట్టుబడి సాయం కొందరు రైతులకు మాత్రమే ఊరటను ఇస్తే మరికొంతమంది రైతులకు అందని ద్రాక్షలా తయారైంది. రైతుబంధు కోసం రైతుల ఎదురుచూపు వర్ణనాతీతం. ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వం కొంతమంది రైతుల ఖాతాల్లోనికి మాత్రమే రైతుబంధును వేయగా, సాయం అందని రైతన్నలు ఎప్పుడొస్తాయోనని ఎదురుచూస్తూ బ్యాంకుల చుట్టూ తిరుగుతూ బ్యాలెన్స్ లను చెక్ చేసుకుంటున్నారు. పంట సాగు కోసం అప్పులు చేసి వరి నాట్లు వేస్తే ఇటు వాతావరణం అనుకూలించక అటు మొగిపురుగు వరి పంట పై దాడి చేసి తీవ్ర నష్టాన్ని కలిగించిన ఆ బాధను దిగమింగుకుంటూ పంటను రక్షించుకోవడానికి నానా తంటాలు పడుతూ పెట్టుబడి కోసం చేసిన అప్పులను ఎలా తీర్చాలో తెలియక తీవ్ర మనస్తాపానికి లోనవుతున్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం వారికి తక్షణ కర్తవ్యం గా రైతుబంధును వారి ఖాతాల్లోకి జమ చేస్తే రైతులకు కొంత ఊరట కలిగించిన వారవుతారు. ప్రభుత్వం ఇంకా ఆలస్యం చేసి రైతన్నలను ఆర్థిక ఇబ్బందుల్లోనికి నెట్టకుండా సాధ్యమైనంత త్వరగా రైతుబంధు సహాయాన్ని రైతుల ఖాతాల్లోకి జమ చేసి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పెన్నులు పంపిణీ.

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని రామాజీపేట్ ఉన్నత పాఠశాల కు చెందిన పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికి వార్షిక పరీక్షలు బాగా వ్రాసి మంచి ఫలితాలు సాధించాలని పూర్వ విద్యార్థి కాంగ్రెస్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ కండ్లపెల్లి సాయికుమార్ సరస్వతి మాత చిత్రపటం గల పరీక్షా ప్యాడ్స్, పెన్నులుపెన్సిల్స్,స్కేల్ లను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు, మంచి ఫలితాలు సాధించి,పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు.దాతను ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్,తాజా మాజీ ప్రజాప్రతినిధులు బెజ్జంకి మోహన్,జకిలేటి హరీష్ రావు, ఆర్.యు.పి.పి.టీ జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్, తెనుగు రమేష్ , తంగళ్ళపెల్లి సతీష్, విజయ్, బూసి రమ, అంజుం బేగం, మైస శేఖర్, ప్రతాప్, అనీల్ లు అభినందించారు.

## పోతిరెడ్డిపల్లి లో సమ్మక్క - సారక్క జాతర పనుల ప్రారంభం

**- కాంగ్రెస్ నాయకులు పంజాల సతీష్ గౌడ్**

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని సమ్మక్క - సారలమ్మ తల్లులకు బుధవారం పూజలు చేసి మహా జాతరకు ఏర్పాట్లు మొదలు పెట్టడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు పంజాల సతీష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత 15 సంవత్సరాలుగా ఆ తల్లుల ఆశీస్సులతో నా సొంత ఖర్చులతో జాతర ఏర్పాటు చేస్తున్నానని, ఈ సంవత్సరం కూడా పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పారిశుధ్య నిర్వహణ, తాగునీరు, స్నానాల కోసం నీటి సౌకర్యం, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. జాతరకు మహిళలు ఎకువగా వచ్చే అవకాశం ఉంటుందని, మహిళలకు బాత్రూంల ఏర్పాట్లు చేస్తామని, జాతరలో ప్లాస్టిక్ వినియోగించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే కేశఖండన, వైద్య సదుపాయాలకు ప్రత్యేక శిబిరంలు, గద్దెలకు రంగులు వేయడం జరుగుతుందని తెలిపారు.



## టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా-వైజ్ఞానిక మహాసభల పోస్టర్ ఆవిష్కరన

**సూర్య,రాయికల్**

టీపీటీఎఫ్ రెండవ రాష్ట్ర మహాసభలు ఖమ్మం అతిథ్యంలో ఫిబ్రవరి 11 మరియు 12 తేదీల్లో నిర్వహిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు రమేష్ మాట్లాడుతు ఇట్టి సభల్లో అంతరాలు లేని విద్య,ప్రజలహక్కు-ప్రభుత్వ బాధ్యత,అసమాన సమాజంలో సమానత్వ విద్య-సాధ్యాసాధ్యాలు,ఫాసిజం-బుద్ధిజీవుల పాత్ర,మహిళల స్థితిగతులు-కర్తవ్యాలు,ప్రభుత్వ విధానాలు-ఆర్థిక సంక్షోభం,అంతర్జాతీయ పరిస్థితులు-ఫలితాలు,ప్రభావాలు మొదలగు అంశాలపై ప్రముఖ వక్తలు ప్రసంగిస్తారని,ఇట్టి మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర్ రావు,సీతక్క,ప్రొ.కోదండరామ్,విమలక్క తదితరులు హాజరు అవుతున్నారని ఉపాధ్యాయులు,విద్యాభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,రవిందర్,సాగరిక, అపర్ణ, శ్రీధర్,శ్రీదేవి,చంద్రకళ,రవి కుమార్,పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేత

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో క్రికెట్ క్రీడాకారులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి అందించిన స్పోర్ట్స్ టీ షర్ట్స్ ను గ్రామశాఖ అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....యువత క్రీడల్లో రాణించాలని క్రీడలతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని అన్నారు. క్రీడల్లో రాణించే యువతకు బీఆర్ఎస్ పార్టీ ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జాగిరి కిరణ్ గౌడ్, నందగిరి భూమేష్,కిషన్,నాగేందర్,రహీమ్,బాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలు పెంచాలి....

## - కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటి కాన్పు సాధారణ ప్రసవాలు పెరిగే దిశగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని, సాధారణ ప్రసవం వల్ల కలిగే లాభాలను గర్భిణీ స్త్రీలకు వివరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వైద్యాధికారులకు సూచించారు. బుధవారం పెద్దపల్లిలోని మాతా శిశు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించిన కలెక్టర్ రోగులకు అందుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా మంచి వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్నామని,



వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగే దిశగా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని, మొదటి కాన్పు సాదరణ ప్రసవం అయ్యేలా అవసరమైన వ్యాయామాలు గర్భిణీ స్త్రీలతో చేయించాలని, సాధారణ ప్రసవం వల్ల కలిగే లాభాలను వారికి విస్తృతంగా వివరించి, సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించేలా చూడాలన్నారు. ఆసుపత్రి తనిఖీ చేస్తున్న సమయంలో పెద్దపల్లి మండలం చిన్న బొంకూరుకు చెందిన బాలసాని లావణ్య, సంపత్ దంపతులకు రెండవ కాన్పులో కవలలు ఆడపిల్లలు జన్మించారని తెలిసి, వారిని కలిసి నేటి సమాజంలో ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, ఈ కవల పిల్లలు భవిష్యత్తులో పెద్ద ఎత్తున రాణించి ఎదుగుతారని కలెక్టర్ దీవించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలి

### -ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను రక్షణతో సాధించుకోవాలని ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాల్లో భాగంగా ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-1 ప్రాజెక్ట్ లోని బేస్ వర్క్ షాప్ నందు బుధవారం నిర్వహించిన సమావేశానికి ప్రాజెక్ట్ ఆఫీసర్ నలజాల రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడం లో భాగంగా సంబంధిత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో,భద్రతతో విధులు నిర్వహించాలని అన్నారు. నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించడం తో పాటు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, అంకిత భావం, సమిష్టి కృషితో అందరము భద్రతతో విధులు నిర్వహిస్తూ,వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 77 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రత తో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేసినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఇట్టి అవగాహన సమావేశాలను మూడు బదిలీ(షిఫ్ట్) లలో గల ఉద్యోగులకు తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పాలపర్తి ఎలీషా, ఫైనాన్స్ ఏజీఎం పి. శ్రీనివాసులు, ఐఈడీ డీజీఎం కాళెపు చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, ఏఐటియుసి ప్రతినిధి డి.టి.రావు, ఐఎన్టియుసి ప్రతినిధి జీ.తిరుపతి తో పాటు ఇతర అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బుధవారం స్థానిక ఎస్ఐ సిరిసిల్ల అశోక్ సైబర్ నేరాలపై 6 నుండి 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మట్లాడుతూ విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. సైబర్ నేరల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఎవరైన మోసపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబరు కాల్ చేసి సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాల, వాటి బారిన పడకుండా తీసుకోవలిసిన జాగ్రత్తలను వివరిం చారు. మైనర్లు విద్యార్థులు వాహనాలు నడిపి ఇబ్బందులు పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హరినాథరాజు, పాఠశాల డైరెక్టర్ ఎర్రం గంగనర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల్లో సమస్యలను గుర్తించాలి

### - ఎంపీడీవో రామకృష్ణ

**సూర్య, కోనరావుపేట**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీల పాలనకు నియమించిన స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల్లోని సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఎంపీడీవో రామకృష్ణ సూచించారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులు,ప్రజా ప్రతినిధులు,సిబ్బందితో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమ నిర్వహణకు సమావేశం నిర్వహించారు. గ్రామంలోని వీధుల్లో పారిశుద్ధ్య కార్మికులతో రోడ్లను ఊడ్చారు. పలు వార్డ్ లను తిరిగి సమస్యలను గుర్తించారు. వారం రోజుల్లో గుర్తించిన సమస్యలను పరిష్కరిస్తామని ఎంపీడీవో తెలిపారు. ప్రత్యేక అధికారులు గ్రామాల్లో విధిగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దేవరకొండ నరసింహ చారి, కార్యదర్శి సాయి కృష్ణ, గ్రామస్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## చిన్నారులకు రాగి లడ్డూల పంపిణీ

**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంతో పాటు నిజామాబాద్ పలు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగలక్ష్మి చిన్నారులకు రాగి లడ్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గర్భిణీ స్త్రీలు, బాలింతలు, అంగన్వాడి కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోషణ మాసంలో భాగంగా అంగన్వాడీలో ఫిబ్రవరి మొదటి వారంలో రాగి లడ్డులు, రెండో వారంలో రాగి జావా, మూడో వారంలో మల్టీ గ్రీన్ లడ్డూలను, నాలుగవ వారంలో మొలకలు అందిస్తామన్నారు. అంగన్వాడీలో అందిస్తున్న పోషకాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. గర్భిణీలు,బాలింతలు అంగన్వాడి కేంద్రానికి వచ్చే భోజనం చేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ ఎంపీటీసీ చారి, ఏఎన్ఎం,అంగన్వాడీ టీచర్లు,చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ప్రతిభ పాటవ పోటీలు

**సూర్య,రాయికల్**

జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని రాయికల్ మండలంలో విద్యార్థులకు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించారు. నీటి సంరక్షణ,ప్లాస్టిక్ నిషేధం,పర్యావరణ పరిరక్షణ అనే అంశంల పై వ్యాస రచన,ఉపన్యాస,క్విజ్ పోటీలు నిర్వహించి జిల్లా స్థాయి కి ఎంపిక చేశారు. ఈ పోటీల్లో ఉపన్యాసం లో బొడ్డుపల్లి రక్షిత(భూపతిపూర్ ఉన్నత పాఠశాల),పాటల పోటీలో డి.విద్యుష (కాస్తురా భా గాంధీ పాఠశాల)పెయింటింగ్ లో ఎం. హంపి(బాలికల ఉన్నత పాఠశాల రాయికల్ ),కవిత్వం లో పి. లాస్యప్రియ(ఉప్పు మడుగు కస్తూరి భా గాంధీ పాఠశాల)లు గెలుపొందారు. కాగా వీరు ఈ నెల 10 న జగిత్యాల లో జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయినారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యయులు శ్రీనివాస్,పొన్నం రమేష్,బొల్లె చిన్నయ్య,పద్మ,రాపర్తి నర్సయ్య,చేరకు మహేశ్వర శర్మ,విజయ్ కుమార్, గిరిధర్,శివరాం,మండలంలోని 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని సందర్శించిన ప్రత్యేక పాలన అధికారి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కొత్తపల్లి మండలం ఎలగందల్ గ్రామ పంచాయితీ ప్రత్యేక పాలన అధికారి, కొత్తపల్లి మండల తహశీల్దార్ రాజేష్ గ్రామాన్ని సందర్శించినారు. అందులో భాగంగా పల్లె ప్రకృతి వనాన్ని,మోడల్ స్కూల్ ను సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ,పంచాయితీ సెక్రటరీ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య అందించేది ప్రభుత్వ కళాశాలలే

**సూర్య మంథని**



ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంథని బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం అన్నారు. బుధవారం మంథని పట్టణంలోనీ జడ్పీ హెచ్ ఎస్ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ అందుబాటులో ఉన్న తమ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్లో చేరితే చదువుతో పాటు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఉచిత విద్యతో పాటు ఉపకార వేతనాలు, అకాడమీ పుస్తకాలు అందివ్వడం జరుగుతుందన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న తమ కళాశాలలో చేరి బంగారు భవష్యత్తును బాటలు వేసుకోవాలన్నరు. అదే ఒరవడిని ఈ విద్యా సంవత్సరం కూడా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు సుమలత, ఉపాధ్యాయుడు భరత్ రెడ్డి, అధ్యాపకులు శ్రీధర్ రావు, తిరుమల్, తిరుపతి, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, మానస పాల్గొన్నారు.

## మెరిట్ జాబితాపై అభ్యంతరాలు తెలియజేయాలి....

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం పరిధిలోనీ జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద ఆయుష్ విభాగంలో ఖాళీగా ఉన్న ఆయుష్ వైద్యాదికారి-1, ఫార్మసిస్ట్-6, స్వీపర్ కమ్ నర్సింగ్ అర్డర్లీ-2 ల పోస్టుల ఉద్యోగ ప్రకటనకు సంబందించిన ప్రొవిజనల్ మెరిట్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఫిబ్రవరి 13 లోగా సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ బుధవారం తెలిపారు. ప్రొవిజనల్ మెరిట్ జాబితాను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నోటీసు బోర్డుపై, అలాగే జిల్లా వెబ్ సైట్ www.peddapalli.telangana.gov.in లో ఫిబ్రవరి 8న ఉదయం 11 గంటలకు ప్రదర్శించడం జరుగుతుందని, ఈ జాబితాపై అభ్యంతరాలు ఉన్న వారు సంబంధిత పత్రాలతో ఫిబ్రవరి 13 లోగా పరిష్కరించుకోవాలని,ఆ తదుపరి జాబితాలో ఎలాంటి సవరణలు చేయబడవనీ తెలిపారు.